




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మే 18, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ప్రతిపక్షాలు గెలిస్తే అయోధ్యపైకి బుల్డోజర్లే




### ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో మోదీ

బారాబంకీ/ఫతేపూర్/హమీర్‌పూర్: కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే అయోధ్య రామమందిరంపైకి బుల్డోజర్లను పంపిస్తాయని, బాలరాముడు మళ్లీ టెంట్‌లోకి వెళ్లాల్సి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. బుల్డోజర్లను ఎక్కడికి పంపించాలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వద్ద ట్యూషన్ చెప్పించుకోవాలని ఆ రెండు పార్టీలకు సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కో దశ పోలింగ్ జరుగుతున్నకొద్దీ ప్రతిపక్ష 'ఇండియా' కూటమి పేకమేడలా కూలిపోతోందని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము హ్యాట్రిక్ సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంలో పేదలకు, యువతకు, మహిళలకు, రైతులకు మేలు చేసే కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ, ఫతేపూర్, హమీర్‌పూర్‌లో సార్వత్రిక ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. జూన్ 4వ తేదీ ఇక ఎంతోదూరంలో లేదని, మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్న సంగతి కేవలం మనకే కాదు, మొత్తం ప్రపంచానికి తెలుసని స్పష్టంచేశారు.

## భారత్‌లో 'రష్యా' పరిస్థితులు: కేజ్రీవాల్



అమృత్‌సర్: మోదీ సర్కార్ హయాంలో దేశపరిస్థితులు రష్యాను తలపిస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. శుక్రవారం అమృత్‌సర్‌లో ఆప్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలతో సమావేశం సందర్భంగా కేజ్రీవాల్ ప్రసంగించారు. " భారత్‌లో కొనసాగుతున్న ఈ నియంతృత్వ పాలనకు ఇంక ఎంతమాత్రం ఆమోదించేదిలేదు. గత 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో ఇలా పనిగట్టుకుని విపక్షనేతలను జైల్లో పడేయడం ఎన్నడూ చూడలేదు. రష్యాలో అయితే కీలక విపక్షనేతలందర్నీ జైలుకు పంపేసి, కొందర్ని చంపేసి పుతిన్ దేశాధ్యక్ష ఎన్నికలు జరిపి 87 శాతం ఓట్లు గుప్పిట బిగించారు. ఎన్నికల్లో విపక్షాలు లేకపోవడంతో ఓట్లు పొందడానికి నువ్వు ఒక్కడివే మిగులుతావు" అని మోదీనుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.



# రుణమాఫీపై నేడు నిర్ణయం




- మంత్రివర్గ భేటీలో చర్చించే అవకాశం
- ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే శాఖలపై కూలంకషంగా చర్చ
- కాళేశ్వరం బ్యారేజీలకు మరమ్మతులపై కీలక నిర్ణయం తీసుకునే చాన్స్
- విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలపైనా దృష్టి పెట్టనున్న కేబినెట్

**రాష్ట్ర మంత్రివర్గ సమావేశం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అంబేడ్కర్ సచివాలయంలో జరగనుంది. లోక్ స భ ఎన్నికల అనంతరం జరుగుతున్న ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతు రుణమాఫీకి నిధుల సమీకరణ అంశంపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే అవకా శం ఉంది.**

హైదరాబాద్: ఆగస్టు 15వ తేదీలోగా రైతు రుణాల ను మాఫీ చేస్తామని సీఎం ప్రకటించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలోనే నిధుల సమీకరణ, రుణమాఫీ కటాఫ్ తేదీలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రెండు లక్షల రూపాయల వర కు పంట రుణాలు తీసుకున్న వారి రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాగా ఈ మేరకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఒక నిర్ణయం తీసు కుని.. నిధులు సమకూర్చే బాధ్యతను అధికార యంత్రాంగంపై పెట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల పురో గతిని సమీక్షించడంతోపాటు, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై కూడా మంత్రివర్గం చర్చించనుంది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తి కానుం డటంతో పునర్విభజన చట్టానికి సంబంధించిన పెండింగ్ అంశాలు, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై కూడా చర్చిం చనున్నారు. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపునకు ఉన్న అవకాశాలపై చర్చించే అవకాశం ఉంది. కుంగిపోయిన


(మిగతా 2వ పేజీలో)



## విజయవాడ రోడ్డును వెంటనే విస్తరించాలి

- ఆలస్యమయ్యేకొద్దీ ప్రమాదాలతో ప్రాణనష్టం పెరుగుతుంది
- ఆర్‌ఆర్‌ఆర్ పనుల ప్రారంభంలో జాప్యం సరికాదు
- అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2లో



## ఏడేళ్ల తర్వాత సవాల్ చేస్తారా?

- భూ కేటాయింపు పిటిషన్‌లో హరీశ్‌రావును తప్పుబట్టిన హైకోర్టు
- 2008లో నాటి ప్రభుత్వం ఇచ్చిన జీవో సమర్థనీయమేనని వ్యాఖ్య

2లో

## షర్మిలకు కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే



2లో

### ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో సిట్...

## అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం



2లో

- ఏపీలో పోలింగ్ రోజున, తర్వాత అల్లర్లు
- తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఘటనలు
- సిట్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించిన ఈసీ
- ఈసీ ఆదేశాలతో సిట్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం



## కేసీఆర్‌ను ఢీకొట్టలేక కవితను జైలుకు పంపారు

2లో

- తిహార్ జైల్లో కవితను కలిసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బాల్క సుమన్



# మరో రెండ్రోజులు వానలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ .. 19న దక్షిణ అండమాన్ సముద్రంలోకి నైరుతి

### రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెం.మీ సగటు వర్షపాతం.. 2 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: రాష్ట్రంలో పలుచోట్ల మరో రెండ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించింది. కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కూడా కురుస్తాయని హెచ్చరించింది. మధ్యప్రదేశ్ కు నైరుతి ప్రాంతంలో చక్రవాతపు ఆవర్తనం (సైక్లోనిక్ సర్క్యులేషన్) కేంద్రీకృతమై ఉందని, ఇది సముద్ర మట్టం నుంచి సగటున 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని తెలిపింది. అదే విధంగా రాయలసీమ, ఉత్తర తమిళనాడు పరిసర ప్రాంతంలో మరో చక్రవాతపు ఆవర్తనం కేంద్రీకృతమై ఉన్న ట్లు వాతావరణ శాఖ వివరించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాం గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా నాగర్ కర్నూల్ జిల్లా జటప్రోలులో 6.75 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అన్ని జిల్లాల్లోనూ సాధారణ వర్షపాతం మించి వానలు కురవడం గమనార్హం.

తగ్గిన ఉష్ణోగ్రతలు: శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదయ్యాయి. ప్రధాన నగరాలను పరిశీలిస్తే..ఆదిలాబాద్‌లో అత్యధికంగా 37.8 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత, మెదక్‌లో అతి తక్కువగా 21.3 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండురోజుల్లో కూడా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వివరించింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు ఈనెల 19న దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవుల వరకు ప్రవేశించే అవకాశం ఉన్నట్లు తెలిపింది.



# యుద్ధం మిగిలే ఉంది: కేసీఆర్

హైదరాబాద్/రంగారెడ్డి జి ల్లా: కొట్లాడి తెచ్చుకున్న తెలంగా ణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, రాష్ట్రంలో యుద్ధం ఇంకా మిగిలే ఉందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఉద్యమ శక్తుల ను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పు లు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన 'సన్ ఆఫ్ ద సాయిల్' (భూమిపుత్రుడు) పు స్తకాన్ని శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా పుస్తక రచయిత శ్రీనివాస్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని ప్రశంసించారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని చెప్పారు. రచయితలు ప్ర జల పక్షాన ఉండాలని కేసీఆర్ ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావవ్యాప్తితో ఉద్యమం ఉధృతమైంద ని గుర్తు చేస్తూ మరోసారి కవులు కళాకారులు ఏకం కావాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటి కాంగ్రెస్ సర్కారు తిరోగమన దిశగా ఆలోచించడాన్ని కేసీఆర్ తప్పుబట్టారు. పదేళ్ల తెలంగాణ పాలనలో ప్రజలకు చిన్న ఇబ్బంది కూడా కలగలేదని కేసీఆర్ తన పాలన మజిలీలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, బాలమల్లు, శరత్, తదితరులు పాల్గొన్నారు. కాగా, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయు డు, బీఆర్ఎస్ యువ నేత పటోళ్ల కార్తీక్‌రెడ్డి రాసిన 'హౌ టు బయ్ ఆన్ ఇండియన్ ఎలక్షన్' పుస్తకాన్ని కూడా కేసీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశంలో సమగ్ర ఎన్నికల ప్రక్రియలో పార్టీల పాత్ర, ఓటర్లు, తదితర అంశాలతో ఈ పుస్తకం రాశారు.

# రుణమాఫీపై నేడు నిర్ణయం

మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల (కాళేశ్వరం) రిపేర్లకు సంబ ంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. ఇందులోని సిఫారసులు పరిశీలించి తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభమవుతున్న నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ తదితర అంశాలను చర్చించి విద్యాశాఖ అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వనున్నట్లు సమాచారం.

# విజయవాడ రోడ్డును వెంటనే విస్తరించాలి

### ఆలస్యమయ్యేకొద్దీ ప్రమాదాలతో ప్రాణనష్టం పెరుగుతుంది

### ఆర్ఆర్ఆర్ పనుల ప్రారంభంలో జాప్యం సరికాదు

### అధికారులతో సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్: హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై 17 ప్రాంతాల్లో ఉన్న బ్లాక్ స్పాట్స్ కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటూ ప్రాణనష్టం జరుగుతున్నందున ఆ రోడ్డును వీలైనంత తొందరలో విస్తరించాల్సిన అవసరం ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రె డ్డి పేర్కొన్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న లోపాలను ముందుగా మరమ్మతు చేయాలని అధి కారులను ఆదేశించారు. మరమ్మతులతో వాహనాలకు ఇబ్బంది ఎదురుకాకుండా, ముందుగా ప్రత్యా మ్నాయ మార్గం ఏర్పాటు చేసి పనులు చేపట్టాలని సూచించారు. అధికారిక అనుమతుల పేరిట ఇంకా జాప్యం చేస్తే ప్రమాదాలు కొనసాగుతూనే ఉంటాయని, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన ఎన్‌హెచ్‌ఏఐ, రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని జాతీయ రహదారుల విభాగం అధికారులతో సమీక్షించారు. విజయవాడ రహదారిపై ప్రమాదాలు జరుగు తున్న చోట్ల వాహనచోదకులు గమనించేలా హెచ్చరిక, సూచిక బోర్డుల ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అతివేగం నియంత్రణ చర్యలు చేపట్టడం, అవసరమైన ప్రాంతాల్లో ఆరు వరుసలకు రోడ్డును విస్తరించటం, కావాల్సిన చోట్ల వెహికిల్ అండర్ పాస్‌లు, రెండు వైపులా సర్వీసు రోడ్ల నిర్మాణం వంటి చేపట్టాలని తెలిపారు. 2021లో మంజూరైన రీజినల్ రింగ్ రోడ్డు పనులు ఈ పాటికే ప్రారంభమై ఉంటే అది ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేసి ఉండేదని మంత్రి అభిప్రాయపడ్డారు.

### షర్మిలకు కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై

# స్టే విధించిన సుప్రీంకోర్టు



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి మాట్లాడొద్దంటూ ఏపీసీసీ చీఫ్ షర్మిలను కడప కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎన్నికల ప్రచారంలో వివేకా హత్య కేసును షర్మిల ప్రధానంగా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాశ్ కు జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారంటూ ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు నేరస్తులకు, ధర్మం వైపు నిలబడ్డ వారికి మధ్య జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో, వివేకా హత్య కేసు గురించి మాట్లాడకుండా షర్మిలకు ఆదేశాలు జారీ చేయాలంటూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు కడప కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన కడప కోర్టు... వివేకా హత్య కేసు గురించి మాట్లాడొద్దని ఏప్రిల్ 16న ఆదేశాలు జారీ చేసింది. కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై షర్మిల హైకోర్టును ఆశ్రయించగా పిటిషన్ ను కొట్టేసింది. దీంతో ఆమె సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉన్నాయని... వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛను హరించేలా కడప కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రతివాదుల వాదనలను కూడా వినకుండా ఏకపక్షంగా ఆదేశాలను జారీ చేశారని తెలిపింది. కడప కోర్టు ఆదేశాలపై స్టే విధిస్తున్నామని... తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాత చేపడతామని చెప్పింది. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది.

# ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో 13 మంది సభ్యులతో సిట్... అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

### ఏపీలో పోలింగ్ రోజున, తర్వాత అల్లర్లు

### తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఘటనలు

### సిట్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించిన ఈసీ

### ఈసీ ఆదేశాలతో సిట్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం



ఏపీలో పోలింగ్ , అనంతరం చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఏపీ ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసింది. ఈసీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. 13 మంది సభ్యులతో కూడిన ఈ సిట్ కు ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వం వహించనున్నారు. ఏసీబీ ఎస్పీ రమాదేవి, అడిషనల్ ఎస్పీ సౌమ్యలత, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సీఐడీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏసీబీ డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు, తిరుపతి ఏసీబీ డీఎస్పీ మనోహరాచారి, గుంటూరు రేంజి పరిధిలో వీఆర్ లో ఉన్న పోలీసు అధికారి భూషణం, వెంకట్రావు, రామకృష్ణ, జీఎల్ శ్రీనివాస్, ఏసీబీ డీఎస్పీ శివప్రసాద్, మొయిన్, ప్రభాకర్ ఈ సిట్ లో సభ్యులుగా ఉన్నారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన ఘటనలపై ఈ సిట్ నివేదిక రూపొందించి ఈసీకి సమర్పించనుంది. సిట్ ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తి చేసి ఏపీ సీఈవోకు తాత్కాలిక నివేదిక అందించినట్టు తెలుస్తోంది.



# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట

తెలంగాణ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎమ్మెల్సీ ఎన్నిక చెల్లదన్న హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. పిటిషన్ విచారణను జులైకి వాయిదా వేసింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి 2022లో విఠల్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. రాజేశ్వర్ రెడ్డిని పోటీ నుంచి తప్పించడమే లక్ష్యంగా విఠల్ ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రాజేశ్వర్ రెడ్డి నామినేషన్ ఉపసంహరణకు గురైంది. దీనిపై రాజేశ్వర్ రెడ్డి అప్పుడే హైకోర్టుకు వెళ్లారు. తాను నామినేషన్‌ను ఉపసంహరించుకోలేదని, కాబట్టి విఠల్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోర్టును కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ ఇటీవల తీర్పు ఇచ్చింది. తాజాగా సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో విఠల్‌కు ఊరట లభించింది.

# కేసీఆర్‌ను ఢీకొట్టలేక కవితను జైలుకు పంపారు



న్యూఢిల్లీ: రాజకీయంగా మాజీ సీఎం కేసీఆర్ ను ఢీకొట్టలేక ఆయన కుమార్తె ఎమ్మెల్సీ కవితను బీజేపీ జైలుకు పంపిందని బీఆర్ఎస్ నేతలు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, బాల్క సుమన్ ఆరోపించారు. మాట వినని, అడ్డుగా ఉన్న ప్రతిపక్ష నేతలపై ఐటీ, సీబీఐ, ఈడీలతో దాడులు చేయిస్తూ అక్రమ కేసు లను బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వా మ్యం ప్రమాదంలో ఉందని, దయచేసి బీజేపీకి ఎవరూ ఓటు వేయొద్దంటూ అభ్యర్థించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితతో తిహార్ జైల్లో ఆర్.ఎస్.ప్రవీణ్, బాల్క సుమన్ అరగంట పాటు ములాఖత్ అయ్యారు. అనంతరం తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. కవిత చాలా ధైర్యంగా ఉన్నారని, నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటా అనే నమ్మకంతో ఉన్నట్లు చెప్పారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టి, ఆమె తరపు న్యాయవాదికి నోటీసులివ్వకుండా సీబీఐ అరెస్టు చేసిందంటేనే ఈ కేసు ఎవరి చెప్పుచేతల్లో నడస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆర్థిక నేరాలకు, ఇతర దేశాల నుంచి నగదు లావాదేవీలకు పీఎంఎల్ఏ కేసు నమోదు చేస్తారని, అసలు ఏ ఆధారా లున్నాయని పీఎంఎల్ఏ నమోదు చేశారో చెప్పా లని వారు డిమాండ్ చేశారు. ప్రముఖుల పేర్లు చెప్పాలంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నారనే విషయం కవిత చెప్పినట్లు తెలిపారు.

# ఏడేళ్ల తర్వాత సవాల్ చేస్తారా?: హైకోర్టు



హైదరాబాద్: పలు ఫిల్మ్ సిటీలకు ప్రభుత్వ భూ కేటాయింపు సమర్థనీయమైనప్పుడు.. ఆనంద్ సినీ సర్వీసెస్‌కు ఇవ్వడం తప్పెలా అవుతుందని పిటిషనర్, మాజీ మంత్రి హరీశ్‌రావును హైకోర్టు ప్రశ్నించింది. అలాగే 2001లో తొలిసారి జీవో జారీ చేస్తే.. 2008లో సవాల్ చేయడం సరికాదని, ఆలస్యానికి కారణాలు కూడా తెలుపలేదని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌లో ఎలాంటి మెరిట్స్ కనిపించనందున కొట్టివేస్తున్నామని స్పష్టం చేసింది. 2001, ఆగస్టు 21న సాధారణ పరిపాలన (ఐఅండ్‌పీఆర్) విభాగం జీవో 355ను జారీ చేసింది. హైదరాబాద్ షేక్‌పేట్‌లోని సర్వే నంబర్ 403లో 5 ఎకరాల భూమిని ఆనంద్ సినీ సర్వీసెస్‌కు ఎకరం రూ.8,500లకు కేటాయించాలని ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్ఎఫ్‌డీసీ)కు ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత ఎందుకో భూమి అప్పగింతను నిలిపివేస్తూ ప్రభుత్వం ఏపీఎస్ఎఫ్‌డీసీకి లేఖ రాసింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక డిసెంబర్, 2008లో మరో జీవో 744ను జారీ చేసి.. భూమిని అప్పగించింది. ఈ రెండు జీవోలను సవాల్ చేస్తూ మాజీ మంత్రి హరీశ్‌రావు 2008లో పిటిషన్ దాఖలు చేశారు. భూ కేటాయింపు చట్టవిరుద్ధమని, జీవోలను కొట్టివేయడంతో పాటు ఈ అంశంపై విచారణ జరిపించాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం ఏపీఎస్ఎఫ్‌డీసీకి 1982లో ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించింది. అలాగే పద్మాలయా స్టూడియోకు 9.5 ఎకరాలు, సురేశ్ ప్రొడక్షన్స్‌కు 5 ఎకరాలతో పాటు ఆనంద్ సర్వీసెస్‌కు కూడా 5 ఎకరాలు కేటాయించారు. దీన్ని సవాల్ చేస్తూ 2004లో దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇది సినీ రంగ అభివృద్ధికి 1982లో ప్రభుత్వం తీసుకువచ్చిన ఓ అద్భుతమైన పాలసీ. 2011లోనూ పలు పిటిషన్లు డిస్మిస్ అయ్యాయి. సుప్రీంకోర్టు కూడా ఈ పిటిషన్లను కొట్టివేసింది. అంతేకాదు దర్శకుడు ఎన్.శంకర్‌కు 5 ఎకరాల కేటాయింపును ఇదే హైకోర్టు సమర్థించింది' అని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. జీవో ఇచ్చిన ఏడేళ్ల తర్వాత పిటిషన్ వేయడం సరికాదని స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం విచక్షణాధికారాన్ని వినియోగించుకుని జాప్యానికి కారణం లేనందున ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నామని తెలిపింది.



## గ్రంథాలయ అధ్యక్షులు నరసింహ కు సన్మానం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రంథాలయ ఆధ్వర్యంలో చిత్రలేఖనం మరియు వివిధ అంశాలపై సమ్మర్ క్యాంపు లో భాగంగా ఈరోజు ప్రముఖ సాహితీ వెత్త ఏభూషి నరసింహ విచ్చేసి విద్యార్థులకు తెలుగు భాషకు ఉన్నటువంటి గొప్పతనాన్ని దిద్దండి దిద్దండి అక్షరాలు దిద్దండి అంటూ గొప్ప పాటను నేర్పించి చిత్రలేఖనానికి సంబంధించి చిత్రాలు ఎలా వేయాలో బోర్డుపై చిత్రాలు వేసి పిల్లలను ఆకట్టుకున్నారు ఇలాంటి శిక్షణ కేంద్రం గుండ్రంపల్లి గ్రంథాలయం నిర్వహించడం ఆలోచనకు అద్దం పట్టే నిదర్శనం అన్నారు ఆనంతరం గ్రంథాలయ అధ్యక్షులు నరసింహ శాలువతో ఆత్మీయ సత్కారం గావించి గుండ్రంపల్లి గ్రామ చరిత్ర పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అనుముల. శ్రీనివాస్, బాల చిత్రకారిణి బోడిగే. కీర్తి, గరిశే అంజయ్య గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## ఘనంగా గంగాదేవి బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 17రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని పెద్ద చెరువు గట్టు మీద నెలకొన్న గంగాదేవి ఆలయం లో శుక్రవారం గంగపుత్ర సంఘం సభ్యులు ఘనంగా బోనాల ఉత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితులు చెరుకు మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, గంగా శివుని కళ్యాణోత్సవం, హోమం నిర్వహించారు. చెరువు లను కాపాడుకోవడమే గంగమ్మ ఉత్సవాల ప్రత్యేకత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రసంఘం అధ్యక్షులు కామని రజనీ కుమార్, కార్యదర్శి హరీశ్ కుమార్, ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాశ్, సభ్యులు మాసపేట మల్లయ్య, వెంకట్రాజం, తెలుగు పండితులు కామని లక్ష్మయ్య, సూర్యప్రకాశ్, రాజేశం, భూమరాజం, కామని నరేశ్, తోపారపు రమేశ్, అరవింద్, ప్రభాస్, మాసపేట రాజ్ కుమార్, చిన్న నర్సయ్య, గంగాధర్, మురళి, పల్లి కొండ లక్ష్మీ నారాయణ, పురోహితులు చెరుకు మధుసూదన్ మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ కార్యకర్తలా పనిచేసిన ప్రొఫెసర్లను వీసీలుగా నియామకం చేయవద్దని సీఎం కు విజ్ఞప్తి చేసిన ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 17.....మాజీ సీఎం కేసిఆర్ పరిపాలనలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఓయూ విద్యార్థి నేత వలిగొండ నరసింహ ఆరోపించారు. కెసిఆర్ కు నమ్మకంగా పనిచేసిన ప్రొఫెసర్ల కు మరోసారి అవకాశం ఇవ్వొద్దని కోరుతూ శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమానికి, తెలంగాణ ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించి ఉద్యమానికి ఊపిరి అందించిన ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ వంటి యూనివర్సిటీలను అభివృద్ధి చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం కు విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ, తెలంగాణ యూనివర్సిటీ వంటి వాటిని కెసిఆర్ తన పదేళ్ల పరిపాలనలో ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా చేసి, యూనివర్సిటీలలో అర్హులకు ఫెలోషిప్లు ఇవ్వకుండా, మెస్ ఫీజులు అధికంగా పెంచి, ప్రైవేటు విద్యాసంస్థల కంటే ఘోరంగా గ్రామీణ నిరుపేద విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం జరిగిందని ఆరోపించారు.. దానికి తోడు యూనివర్సిటీలలో నిర్బంధాలు, కేవలం బిఆర్ఎస్ కార్యక్రమాలకే అనుమతులు, ప్రశ్నించిన విద్యార్థులపై కేసులు మోపడం గత ప్రభుత్వంలో అధికంగా జరిగాయి, కెసిఆర్ వ్యక్తిగత ఆలోచన విధానానికి అనుగుణంగా కనీస నైతిక విలువలు మరిచి, విజ్ఞత లేకుండా ప్రొఫెసర్ లు, తమ పదవులు, స్వలాభమే ఎజెండాగా గత ప్రభుత్వంలో వీసీలుగా మరియు వివిధ పదవుల్లో పనిచేసిన ప్రో. లింబాద్రి ప్రొ. గంటా చక్రపాణి,ప్రొ వెంకటరమణ, ప్రో.డి.రవీందర్ ప్రో.టి రమేష్ లాంటి ప్రొఫెసర్లను పునర్ నియామకం చేయకుండా, ఉన్నత విద్యలో ఇంకా కొనసాగుతున్న మరికొందరు ప్రొఫెసర్లను, అధికారులను కూడా తొలగించి. సైద్ధాంతిక విలువలు, రాష్ట్ర పునర్నిర్మాణం లో విద్య వ్యవస్థ బలోపేతం చేయడం కోసం నిబద్ధత కలిగిన్నటువంటి ప్రొఫెసర్లని వైస్ ఛాన్సర్లుగా, ఉన్నత విద్యలో నియామకం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల పక్షాన ప్రజా పాలన అందిస్తున్నటువంటి రేవంత్ రెడ్డి కి తాము విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోక్య నాయక్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ మే 17 :( వార్త మిర్రర్ )యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండల రాచకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణరెడ్డిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి నాయక్, నారాయణ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

### ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని నిరసన

### -రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించిన రైతులు

### -అధికారుల హామీ తో ధర్నా విరమణ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 17ధాన్యం కొనుగోలు జాప్యంతో పాటుగా తూకం వేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించకపోవడంపై కడుపు మండిన రాయికల్ మండలం మహితపూర్ రైతులు రోడ్డెక్కారు.. శుక్రవారం ఉదయం రాయికల్- మైతాపూర్ రోడ్ డ్యాం సమీపంలో రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సొసైటీ కొనుగోలు కేంద్రం నిర్లక్ష్యంతో రోడ్డుపైకి రావాల్సి వస్తుందని, కేవలం ఆరుగురు హమాలి కూలీలతో ధాన్యాన్ని తూకం వేస్తున్నారని, తూకం వేసిన ధాన్యాన్ని లారీల కొరత ఉందంటూ మిల్లుకు తరలించకపోవడంతో ఆరు గాలాల పాటు శ్రమించి పండించిన పంట అకాల వర్షంతో తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే వర్షాలు కురిసి ధాన్యం తడిస్తే తమ పరిస్థితి ఏమిటని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓను ప్రశ్నించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల జాప్యంతో ప్రయివేటు వ్యక్తులకు ధాన్యం విక్రయించాల్సి వస్తుందని, త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టాలని సొసైటీ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న స్పందన లేకపోవడంతో ప్రతి సంవత్సరం రోడ్డు ఎక్కాల్సి వస్తుందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వేగంగా కొనుగోలు జరిపి ధాన్యాన్ని వెంటనే మిల్లుకు తరలించే ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. రైతుల ఆందోళన సమాచారంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.పద్మయ్య, ఏఎస్ఐ దేవేందర్ పది రోజుల్లో కల్లాల వద్ద నుండి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సిఈఓకు సూచించి,రైతులకు నచ్చజెప్పడంతో నిరసన విరమించారు. రైతుల ధర్నా తో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

## ఓయూ ఆర్ట్స్ కళాశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ను ప్రారంభించిన వీసీ ప్రొఫెసర్ డి .రవీందర్ యాదవ్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 17 . ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ను శుక్రవారం వైస్ ఛాన్స్ లర్ ప్రొ. డి. రవీందర్ ప్రారంభించారు. డిజిటల్ బోర్డులను తొలుత ఆర్ట్స్ కళాశాలలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిపార్ట్ మెంట్ లో విసి ప్రారంభించారు. తర్వాత ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ , తెలుగు శాఖలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వి సి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యార్థులకు ఎఫెక్టివ్ బోధనను అందించే ఉద్దేశంతో తరగతి గదుల్లో డిజిటల్ బోర్డ్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంజనీరింగ్ ..టెక్నాలజీ విద్యార్థులకే కాకుండా ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ విద్యార్థులకు సైతం డిజిటల్ క్లాస్ రూమ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. వివిధ రకాల సాంకేతిక అవకాశాలను ఉపయోగించుకుని డిజిటల్ బోర్డుల ద్వారా విద్యార్థులకు ఆధునిక పద్ధతిలో, అంతర్జాతీయ స్థాయిలో పాఠాలు బోధించే అవకాశం చేకూరుతుందని విసి వివరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు మాట్లాడుతూ కళాశాలలోని (పి. జి) ఎం. ఏ కోర్సులకు 25 డిపార్ట్మెంటులకు చెందిన తరగతి గదుల్లో అత్యాధునిక డిజిటల్ బోర్డులను విసి సహకారంతో ఏర్పాటు చేశామని చెప్పారు. టీచింగ్ అండ్ లెర్నింగ్ ప్రక్రియలో విద్యార్థులు, అధ్యాపకులకు ఈ డిజిటల్ బోర్డులుఎంతో అనుకూలంగా, మరింత ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డి ప్రొఫెసర్ బి రెడ్యానాయక్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ తలత్ సుల్తానా ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ షఫర్డ్ భీనవేని (అకాడమిక్), వైస్ ప్రిన్సిపాల్ డా..బాలు నాయక్ (హాస్టల్స్ ), వివిధ శాఖలకు చెందిన హెడ్స్, బి ఓ ఎస్ చైర్మన్లు, ఫ్యాకల్టీ మెంబర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పరామర్శించిన సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

చిట్యాల వార్తా మిర్రర్:తేనెటీగల దాడికి గురైన మున్సిపల్ కార్మికులను సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పరామర్శించారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో శుక్రవారం నాడు విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులను తేనెటీగలు చుట్టుముట్టాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మున్సిపల్ వర్కర్స్ జిట్ట మనెమ్మ, రుద్రవరం అండాలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని నగేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, సిపిఎం మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జడల నర్సింహా,పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, శోభ, ధనలక్ష్మి,ముత్తయ్య, శేఖర్,వెంకటేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలిపించాలి

### - బీజేపీ నేత సంజయ్ దాస్ గౌడ్



చిట్యాల వార్తా మిర్రర్:వరంగల్ – ఖమ్మం – నల్లగొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి కి వేసి గెలిపియాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మలిదశ తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. గత ఎన్నికల్లో రెండు పర్యాయాలు పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి అసమర్ధుడికి ఓటు వేసి మోసపోయారని, పది సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేసి దాని ఫలితం మన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి అధికారం కోల్పోయిందని విమర్శించారు.. అధికార పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి నియామకాలు చేపడతాం అని నిరుద్యోగులకు చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ ను ప్రకటించ లేదని బీజేపీ నేత సంజయ్ దాస్ గౌడ్ విమర్శించారు. బీజేపీ అభ్యర్థి గుజ్జాల ప్రేమెందర్ రెడ్డి కి ఓటు వేస్తే శాసన మండలిలో నిరుద్యోగుల సమస్యల పై శాసన మండలి లో ప్రభుత్వం పై పోరాటం చేస్తడాన్నారు.



## పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావాలంటే రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో వార్త మిర్రర్ దినపత్రిక ప్రతినిధితో జిల్లా బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ, శాసనమండలి ఉప ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతుడు, ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు ర్యాకల శ్రీనివాస్, భువనగిరి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులారా.! ఒక్కసారి ఆలోచించండి, విద్యావంతులందరూ అర్థం చేసుకొని, పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మందమర్రి మే 17: వార్త మిర్రర్ ప్రతినిధి విద్యుత్ వినియోగదారులకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎస్ టి మల్లేశం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 11కేవి విద్యుత్ లైన్ మరమ్మతులు, విద్యుత్ లైన్ లను తాకుతూ, దగ్గరగా ఉన్న చెట్టుకొమ్మలను కట్టు వేయడం కొరకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని విద్యానగర్, మున్సిపల్ కార్యాలయం, సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం, అంగడి బజార్, రామన్ కాలనీ, యాపల్, కేకే 2, టోల్ ప్లాజా, అందుగుల పేట, ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, గఫూర్ బాబా పరిధిలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### -మరొకరికి తీవ్ర గాయాలు




మందమర్రి మే 17: వార్త మిర్రర్ ప్రతినిధి మంచిర్యాల జిల్లా కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జగన్నాధుల దేవేందర్ మృతి చెందగా, తుంగపిండి రమేష్ తీవ్ర గాయాల పాలయ్యాడని కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవేందర్, రమేష్ లను సంగారెడ్డి జిల్లాకు చెందిన మంగలి ప్రసాద్ అనే ఐచర్ వ్యాన్ డ్రైవర్ (వ్యాన్ నెంబర్ ఏపి 28టిసి 7923) కూలి పని నిమిత్తం రెబ్బెనకు తీసుకువెళ్తుండగా, మార్గమధ్యలో మధుర జంక్షన్ హోటల్ సమీపంలో సోమగూడెం బైపాస్ రోడ్డు వద్ద గుర్తుతెలియని లారీని వెనక నుండి ఢీకొట్టడంతో జగన్నాధుల దేవేందర్ అక్కడక్కడ మృతిచెందగా, తుంగపిండి రమేష్ ఎడమ చెప్పుకు, ఎడమ కాలు తొడకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ఐచర్ వ్యాన్ డ్రైవర్ మంగలి ప్రసాద్ వ్యాన్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతోనే ప్రమాదం జరిగి దేవేందర్ మృతి చెందాడని దేవేందర్ అన్న జగన్నాధుల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాదు చేస్తున్నామన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన కాసిపేట 2 గని కార్మికులు

మందమర్రి మే 17: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియాలోని కాసీపేట -2 గనిలో విధులు నిర్వహిస్తూ, ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చ రమేష్ కుటుంబానికి గని ఉద్యోగులు విరాళాన్ని అందజేశారు. గని కార్మికులు అందరూ కలిసి సేకరించిన విరాళం 1,10,100 రూపాయల నగదును గని కార్మిక సంఘాల నేతలు శుక్రవారం పట్టణంలోని సిఐఎస్ఎఫ్ కాలనీ లోని రమేష్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, తమ తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని, తమ వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సుభాష్ చంద్రబోస్, మైనింగ్ సర్దార్ కేతన్, వినోద్, టిబిజికెఎస్ నాయకులు సారంగపాణి, సిఐటియు గని పిట్ కార్యదర్శి సురేష్, ఐఎన్టీయూసీ నాయకులు కారుకూరి తిరుపతి, రాజ కొమురయ్య లు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శిగా పసుపులేటి వెంకటేష్

మందమర్రి మే 17: వార్త మిర్రర్ ప్రతినిధి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా పసుపులేటి వెంకటేష్ నియమితులయ్యారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగతి సాంబయ్య, జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ లు ఈ మేరకు వెంకటేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు సాంబయ్య రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ, వామపక్ష భావాలు మెండుగా ఉండి, గత 17 సంవత్సరాలుగా పార్టీలో, యువజన సంఘంలో రాష్ట్రస్థాయిలో పనిచేసి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో ఉద్యమాలు నిర్మించి, పోరాటాలు చేసిన ప్రజల పక్షపాతి, యువజన సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన యువనేత వెంకటేష్ అని తెలిపారు. జిల్లా ప్రజలకు సుపరిచితుడైన వెంకటేష్ ఎన్నో కేసులను, నిర్బంధాలను ఎదుర్కొన్నాడని,ఆయన పోరాటాలను గుర్తించి ఆయనకు జిల్లా కమిటీల స్థానం కల్పించామని తెలిపారు. వెంకటేష్ రాష్ట్రంలో, జిల్లాలో పార్టీని, ప్రజాసంఘాలను బలోపేతం చేస్తాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని అనివార్య కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీలో సైతం ఇన్నాళ్లు ప్రజలు ఇబ్బంది పెట్టిన భూకబ్జాదారులను, అవినీతిపరులను, కాంగ్రెస్ నాయకులను కించ పరిచిన వారిని కాంగ్రెస్ లో చేర్చుకోవడం, కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఒంటెద్దు పోకడలు భరించలేక, ఇంతకాలం ప్రజాసమస్యలపై పోరాడిన తాను ఆ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ ను వీడానని తెలిపారు. త్యాగాల పునాదులపై ఏర్పడ్డ, ప్రజాసమస్యల పరిష్కార వేదికైనా ఎంసిపిఐ(యు)తిరిగి చేరడం



ఆనందంగా ఉందన్నారు. తిరిగి జిల్లాలో పార్టీని ప్రజాసంఘాల బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నాయకులు కామెర పద్మ, దుర్గం లక్ష్మి, రాజారాం, వంశీ, ఆకాష్ లు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు రాజకీయ ప్రాబల్యాన్ని ప్రదర్శించాలి

## రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర పిలుపు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు రాజకీయ ప్రాబల్యాన్ని ప్రదర్శించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. నాగర్ కర్నూలు జిల్లా తూడుకుర్తి లో నిర్వహించిన సగరకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ముందు తూడుకుర్తిలోని సగరకుల గురువైన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం ఏర్పాటుచేసిన సంఘం సమావేశంలో ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో సగరులు రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే కుల సమాజం నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతుందని, అందుకు తొలి అడుగులు గ్రామస్థాయిలో వార్డు మెంబర్ నుంచే ప్రారంభించాలని పిలుపునిచ్చాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా సగరులు అత్యధిక సంఖ్యలో పోటీలో నిలబడి గెలవాలని పిలుపునిచ్చారు. సగరులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుకు లోను కావడం పాలకులే కారణమని, అందుకు రాబోయే రోజులలో ఆయా రాజకీయ పార్టీలకు సమాదానాంగా రాజకీయ వ్యవస్థను నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి సగరుడు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ చేపట్టిన కుల గణనలో సభ్యత్వం స్వీకరించి ప్రమాద బీమా పథకాన్ని పొందాలని, ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన లేబర్ కార్డు ను ప్రభుత్వ ఉద్యోగులు కానీ ప్రతి సగరుడు పొందాలని పిలుపునిచ్చారు. తమ కుల దైవమైన శ్రీరామచంద్రుని గురించి ఎవరు తప్పుగా మాట్లాడిన సహించేది లేదని హెచ్చరించారు. తూడుకుర్తి సగర సంఘం గ్రామ కమిటీ



అధ్యక్షులు సుధాకర్ సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, రాష్ట్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, తూడుకుర్తి యువజన సంఘం అధ్యక్షులు రాములు సగర, సగర సంఘం నాయకులు గట్టయ్య సగర, రాజేందర్ సగర, గుంటి శ్రీనివాస్ సగర, చంద్రశేఖర్ సగర, సత్యనారాయణ సగర, చంద్ర నారాయణ సగర తదితరులు పాల్గొన్నారు.

# ఇతనాయిల్ పరిశ్రమ స్థలాన్ని పరిశీలించిన సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

## అడిషనల్ కలెక్టర్ కారును అడ్డుకున్న నర్సింహుల పల్లి గ్రామస్తులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 17సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం నర్సింహులపల్లి గ్రామానికి దగ్గరలో నిర్మిస్తున్న ఇథనాల్ వైట్ ఫిల్డ్ బయో ఉత్పత్తి పరిశ్రమ నిర్మాణ పనులు రద్దు చేయాలని గత కొన్ని నెలల నుండి గ్రామస్తులు వ్యతిరేకిస్తున్న ఇతనాయిల్ పరిశ్రమ ప్రదేశాన్ని పరిశీంచిన సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి నర్సింహుల పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు,పరిశ్రమ ప్రతినిధులతో గ్రామస్తులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో గ్రామస్తులకు పరిశ్రమ నిర్మాణం పైన ఉన్న సందేహలను పరిశ్రమ ప్రతినిధులు తెలిపే ప్రయత్నం చేయగా గ్రామస్తులు పరిశ్రమ వలన తాము అనేక రకాల నష్టాలు ఎదురుకుంటామని ఈ ప్యాక్టరీ నిర్మించడం వల్ల నీటి కాలుష్యం,వాయు కాలుష్యం వలన వెలువడే దుమ్ము వలన పంటలకు నష్టం వాటిల్లుతుందని,మాకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం వాటిల్లుతుందని ఉందని గ్రామస్తులు తమ గోడు ఆడిషినల్ కలెక్టర్ కి వెళ్ళావించుకున్నారు.అనంతరం ఆడిషినల్ కలెక్టర్ మాట్లాడుతూ ఇతర ప్రదేశాలలో జరిగే ఇథనాల్ పరిశ్రమను సందర్శించి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నాకే పరిశ్రమ నిర్మాణం చేయాలని తమకు తెలియకుండా నిర్మాణ పనులు చేపట్టవద్దని గ్రామస్తులు అదనపు కలెక్టర్ ను కోరగా తాము ఇక్కడి పరిస్థితులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.సమావేశం పూర్తి అయి వెళ్లిపోయే క్రమంలో గ్రామస్తులు ఇథనాల్ పరిశ్రమ నిర్మించ వద్దని కారును అడ్డుకొని నిరసన వ్యక్తం చేయగా పోలీసులు గ్రామస్థులకు



నచ్చ చెప్పడంతో నిరసన విరమించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి. రామూర్తి,ఎమ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి,సూపర్డెంట్ అంజయ్య,కార్యదర్శి వంశీధర్,త్రి టౌన్ ఎస్ఐ విద్యాసాగర్,ఏసీపీ జి.మధు,సి ఐ శ్రీనివాస్,బెజ్జంకి ఎస్సై కృష్ణా రెడ్డి,చిన్నకోడూర్ ఎస్సై బాలక్రిష్ణ,రాజ గోపాల్ పేట ఎస్సై భాస్కర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డిండి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ

డిండి మే 17 వార్త మిర్రర్ ::ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆద్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం డిండి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ యూ ఐ ఎల్లవేళలా విద్యార్థులకు, యువతకు అందుబాటులో ఉంటుందని , యువత క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాధమోని శ్రీనివాస్ గౌడ్ ,డిండి మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అవుట మల్లేష్, కాంగ్రెస్ నాయకులు కలిం, సీపీఐ నాయకులు గోవర్ధన్, ఏ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, వావిళ్ళ బాలరాజు, జంతుక రేణయ్య , అనేశ్, అరవింద్, చిరంజీవి , సైదులు , కార్తీక్, శివ, రాంబాబు,శ్రీకాంత్, రమేష్, అనిల్,మహేష్,రోహిత్,హరీష్, అజేష్, పి.అనిల్, అంజి , రాకేష్, పరమేష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర సీఎం ను కలిసిన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు

మంగపేట, మే 17 వార్త మిర్రర్,ఈరోజు హైదరాబాద్ లోని (మాదాపూర్ ) లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు....



# అక్రమంగా తరలిస్తున్న పిడీఏస్ బియ్యాన్ని పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్,రాజగోపాలపేట పోలీసులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 17సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంక్షాపూర్ గ్రామ శివారులో మాలోత్ శంకర్ గ్రామం పుట్టగూడెం రాజపేట మండలం జిల్లా యాదాద్రి భువనగిరి అతను తన ఆటో నెంబర్ టీఎస్30టి-3051 గలదానిలో 5 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం తరలించుచుండగా పట్టుకొని విచారించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది రాజగోపాలపేట పోలీసులు పట్టుకున్నారు. రాజగోపాలపేట ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభిస్తామని తెలిపారు.

## యమపాశాలుగా విద్యుత్ వైర్లు

## విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందించిన చింతపల్లి గ్రామస్తులు



చింతపల్లి, వార్తమిర్రర్ మే 17 చింతపల్లి మండల కేంద్రంలోనీ బీసీ కాలనీ లో 11 కెవి కరెంటు వైర్లు ఇండ్లపైకప్పు మీదుగా ఉన్నాయి. ఈకరెంటు వైర్లను తొలగించి ప్రజలకు ఎలాంటి హాని జరగకముందే మరమ్మత్తు చేయగలరని శుక్రవారం చింతపల్లి విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో చింతపల్లి గ్రామస్థులు గోవింద్ రవికుమార్, సముద్రాల నగేష్, ఉప్పల యాదయ్య, వెన్నం శేఖర్, నల్లవెల్లి సైదులు, అభినవ్, పానుగంటి రాము, గోవింద శివ, గూడెల్లి కోటేష్, నాగయ్య, బెల్సెస్ తదితర యువకులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో అవకాశవాదులను ఓడించాలి

## టి జె ఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి

మిర్యాలగూడ, మే:- 17 (వార్త మిర్రర్) వరంగల్ ,నల్గొండ ,ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలలో తెలంగాణ జన సమితి ఇప్పటివరకు ఎవరికీ మద్దతు తెలపలేదని ఈ విషయంపై రెండు, మూడు రోజులలో రాష్ట్ర కమిటీ నిర్ణయము నిర్ణయం తీసుకుంటారని అన్నారు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. విలేఖరి సమావేశంలో వీరు మాట్లాడుతూ ఈ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి, అవకాశం కోసం వివిధ పార్టీలు మార్చి బ్లాక్ మెయిల్ చేసే వారిని ఓడించాలని అన్నారు. శాసనమండలికి వెళ్లే అభ్యర్థులు విద్యావంతులు నీతి, నిజాయితీ కలిగిన ప్రజాస్వామ్య విలువలు కలిగిన అభ్యర్థులను గెలిపించవలసిన అవసరం ఉన్నది .గతంలో జరిగిన ఎన్నికలలో పట్టభద్రులు పొరపాటు చేసి తప్పుడు పద్ధతులలో అధికంగా ఖర్చుపెట్టిన అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించడం వలన పట్టభద్రుల సమస్యలు పట్టించుకోలేదని విషయం తెలిసినదే. నిరుద్యోగుల, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పట్ల అవగాహన కలిగి నీతి నిజాయితీగా పనిచేసే వారిని మాత్రమే గెలిపించుకోవాలని కోరారు.




# పట్టభద్రులకు జరిగే ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిదే విజయం

మిర్యాలగూడ, మే 17:-( వార్త మిర్రర్) నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం నుండి 4 సార్లు బిఆర్ఎస్ గెలిచిందని ఈ సారి కూడా బిఆర్ ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుస్తారని మాజి ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాకేష్ రెడ్డి సమర్థుడని, విదేశాల్లో చదువుకున్న విద్యావంతుడని, ఉద్యోగ, నిరుద్యోగ, యువత, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్నవాడని, ప్రశ్నించే గొంతుకని వారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 1,64,000 ప్రభుత్వ, 20లక్షల ప్రైవేటు ఉద్యోగాలు కల్పించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన 30,000 ఉద్యోగాల నోటిఫికేషన్ ఉద్యోగాలిచ్చి మెమిచ్చామంటున్నారని విమర్శించారు. అదేవిధంగా బిజేపి ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలని ఇవ్వలేదని ఆరోపించారు. ఈ నెల 21న 2000 మంది పట్టభద్రులతో టీఎన్ఆర్ గార్డెన్స్ లో విస్తృత సమావేశం ఏర్పాటు చేసినట్టు, మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి, అభ్యర్థి రాకేష్ రెడ్డి హాజరవుతారని, 24న అభ్యర్థి రాకేష్ రెడ్డి మిర్యాలగూడలో మార్నింగ్ వాక్ ఉంటుందని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డీ, డిసిఎంఎస్ చైర్మన్ డి.నారాయణరెడ్డి, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ.మోహ్సిన్ అలి, వేములపల్లి, మాడగులపల్లి పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, నాయకులు డి. చిట్టిబాబు, కట్టా మల్లేష్ గౌడ్, డి.అంజయ్య, రవీందర్ నాయక్ లు పాల్గొన్నారు.

# భారతదేశ ఎన్నికలపై ఓ పుస్తకం రాసిన బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

## కార్తిక్ రెడ్డి రాసిన 'హౌ టూ బయ్ ఆన్ ఇండియన్ ఎలక్షన్' పుస్తకాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్



వార్త మిర్రర్ మే 17 : అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశంలో సమగ్ర ఎన్నికల ప్రక్రియలో పార్టీల పాత్ర,ఓటర్లు,తదితర అంశాలతో ఈ పుస్తకం రాసినట్లు తెలుస్తుంది .గతంలో ఎన్నికలకు,ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు తేడాలు,వర్తమాన రాజకీయ అంశాలు,ఎన్నికలను ఎదు ర్కోవడం ఎలా,సవాళ్లు లాంటి అన్ని అంశాలు ఈ పుస్తకంలో పొందుపర్చినట్లు తెలిసింది.యువ నేతగా రాజకీయాల్లో వచ్చి,గతంలో చేవెళ్ల పార్లమెంట్ కు పోటీ చేసిన కార్తీక్ రెడ్డి అనంతర కాలంలో అనేక పుస్తకాలు చదివారు. బీ ఆర్ ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ తరుపున అధికారికంగా జాతీయ మీడియాలో మాట్లాడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.తెలుగు ఆంగ్లం, హిందీ,భాషల్లో పట్టు ఉన్న కార్తీక్ రెడ్డి జాతీయ మీడియాలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.తాజాగా ఇంగ్లీష్ లో రాసిన ఈ పుస్తకంతో మరోసారి వార్తల్లో నిలిచారు.



# మహేశ్వరం మండలంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ మే 17 : మహేశ్వరం మండల పరిధిలోని పెద్దపులి నాగరం గ్రామనికి చెందిన మాజీ ఎంపిటిసి %ఆ% మాజీ ఉపసర్పంచ్ జెల్ల. శ్రీశైలం గౌడ్, అలాగే చిన్నతుప్రా గ్రామానికి చెందిన బొగ్గుల.రాము బిఆర్ఎస్ పార్టీ గ్రామ వైస్ ప్రెసిడెంట్, సోషల మీడియా కన్వీనర్ తండ్రి బొగ్గుల రాంచెంద్రయ్య బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరణించారు. వారి ఇరువురి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ఇంటి పెద్దలను కోల్పోవడం బాధాకరం దర్యంగా ఉండాలని చెప్పి పరామర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డి .వారితో పాటు మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షులు హన్మగళ్ల.చెంద్రయ్య ,పిఎసిఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ ,వైస్ చైర్మన్ దేవరంపల్లి.వెంకటేశ్వర రెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ ,పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని.ప్రభాకర్,మాజీ సర్పంచ్ లు మంత్రి.రాజేశ్ ,థామస్ రెడ్డి ,బండారు.లింగం ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు ,జాన్ రెడ్డి ,బిసి సెల్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, సుల మల్లేష్ ,ఆంజనేయులు గౌడ్ ,రఘుపతి,తదితరులు పాల్గొన్నారు.

## గత పట్టభద్రుల ఎన్నికలలో అవకాశవాద రాజకీయాలకు పాల్పడ్డ వ్యక్తులను ఓడించండి టీజేఎస్ జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి



మిర్యాలగూడ, మే:- 17 (వార్త మిర్రర్) ఈనెల 27న వరంగల్ ,నల్గొండ ,ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలలో తెలంగాణ జన సమితి ఇప్పటివరకు ఎవరికీ మద్దతు తెలపలేదని ఈ విషయంపై రెండు, మూడు రోజులలో రాష్ట్ర కమిటీ సమాలోచన చేసి నిర్ణయము తీసుకుంటామని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించుకోవాలని, ఒక వ్యక్తి వివిధ పార్టీలు మార్చి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ పూర్తి అబద్దాలను ప్రచారం చేస్తున్న వారిని ఓడించాలని అన్నారు. గత పట్టభద్రుల ఎన్నికలలో ఎన్నికలలో గెలిచిన అభ్యర్థి పదవీకాంక్షతో పట్టభద్రుల ఆశయాలను తుంగలో తొక్కి తెలంగాణ ఉద్యమ సారథి ప్రొఫెసర్ కోదండరాం ఓడిపోవడానికి కారణమైన అదికార పార్టీ అభ్యర్థికి మళ్లీ ఓటు వేసే ముందు పట్టబద్రులు ఆలోచించి విద్యావంతులైన పట్టభద్రుల ఓటర్లు నీతి, నిజాయితీ కలిగిన ప్రజాస్వామ్య విలువలు కలిగిన అభ్యర్థులను గెలిపించవలసిన అవసరం నేటి యువత ప్రజాసామీకావాదులపై ఉన్నదని అన్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో పట్టభద్రులు పొరపాటు చేసి తప్పుడు పద్ధతులలో అధికంగా ఖర్చుపెట్టిన అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించడం వలన పట్టభద్రుల సమస్యలు పట్టించుకోలేదని విషయం తెలిసినదే. నిరుద్యోగుల, ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పట్ల అవగాహన కలిగి నీతి నిజాయితీగా పనిచేసే వారిని మాత్రమే గెలిపించుకోవాలని కోరారు.

## దళిత మైనర్ బాలిక ఆత్మహత్య యశ్వంత్ ఏ కారణమని పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ, మే 17:-( వార్త మిర్రర్) అనుమానాస్పద స్థితిలో దళిత మైనర్ బాలిక, నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన దాసరి చంద్రశేఖర్, వెంకటమ్మ దంపతుల 17 సంవత్సరాల వయసుగల మైనర్ దళిత బాలిక నల్గొండలోని ఓ కళాశాలలో నర్సింగ్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. బాలిక తండ్రి చంద్రశేఖర్ కొద్ది నెలల క్రితం మృతిచెందగా తల్లి వెంకటమ్మ తన కుమార్తెతో కలిసి పుట్టిన గ్రామమైన ఉట్లపల్లిలో తల్లి వద్ద ఉంటూ కుమార్తెను చదివించుకుంటుంది. వేసవి సెలవులు కావడంతో మైనర్ బాలిక ఇంటి వద్ద ఉంటుంది. మిర్యాలగూడ మండలంలోని తక్కెలపాడు గ్రామానికి చెందిన దేశబోయిన యశ్వంత్ తో కొంతకాలంగా పరిచయం ఏర్పడంతో సన్నిహితంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరు తరచూ ఫోన్లో మాట్లాడుకునేవారని తెలిసింది. అయితే గత మూడు రోజుల నుంచి ఇద్దరి మధ్య ఫోన్లో గొడవ జరగడంతో మైనర్ బాలిక యశ్వంత్ ఫోన్ నెంబర్ ను బ్లాక్ లిస్టులో పెట్టిందని శుక్రవారం యశ్వంత్ ఊట్టపల్లి గ్రామంలోని ఆ మైనర్ బాలిక ఇంటికి వచ్చి నిలదీసి ఆమె ఫోన్ ను లాక్కొని వెళ్లాడు. దీంతో మనస్థాపం చెందిన మైనర్ బాలిక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకుంది. దీన్నీ గమనించిన స్థానికులు తల్లికి సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలిక మృతి చెందిందని వైద్యులు తెలిపారు. తల్లి వెంకటమ్మ ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో ఈ సంఘటన జరిగింది. ఆ బాలిక మృతదేహాన్ని డిఎస్పి కె.రాజశేఖర్ రాజు పరిశీలించి సంఘటనకు దారితీసిన కారణాలపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. తన కుమార్తె మృతికి తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన యశ్వంత్ ప్రవర్తనే కారణమని ఆరోపిస్తూ డిఎస్పి ఎదుట తల్లి విలపించింది. బాలిక తల్లి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని డిఎస్పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ కె.సురేష్ తెలిపారు.



## మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

దేవరకొండ మే 17 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణానికి చెందిన ఏషాల శ్రీనివాసులు గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రైవేట్ ఆస్పత్రిలో రెండు నెలల పాటు ఐసీయూలో చికిత్స పొందుతూ ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుండి దాదాపుగా 15 లక్షల రూపాయలు ఖర్చు అయిందని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఏషాల శ్రీనివాస్ కు ముగ్గురు ఆడపిల్లలు. ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైన శ్రీను వారి కుటుంబ సభ్యులకు శ్రీనే పెద్దదిక్కు కావడంతో కుటుంబ పోషణకు, వారి ఆస్పత్రి చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గత నెల హెల్పింగ్ అండ్ అసోసియేషన్ వారినీ సంప్రదించారు. వారు వెంటనే స్పందించి ఏషాల శ్రీనివాసులు అచ్చంపేటలోని వారి బంధువుల ఇంట్లో ఉంటున్నారని విషయం తెలుసుకొని హెల్పింగ్ అండ్ అసోసియేషన్ తరపున 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి అసోసియేషన్ తరపున వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్వేష్ రెడ్డి కేశ నరేష్ అంజి శివ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో నర్రా బాలు

దేవరకొండ మే 17 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి సోషల్ మీడియా ప్రతినిధులు సహకారం మరువలేనిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం నాడు హైదరాబాదులో రాష్ట్రస్థాయి సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశం దస్పాల హొటల్లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు సోషల్ మీడియా పాత్ర ఎంతో ఉందని, భవిష్యత్తులో కాంగ్రెస్ సోషల్ మీడియాకి అండగా ఉంటానని, ఇటీవల రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధులకు ఢిల్లీ పోలీసులు కేసులు పెట్టి వేధిస్తున్న క్రమంలో వారికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రెస్ విభాగం చైర్మన్ రామ మోహన్ రెడ్డి, సోషల్ మీడియా చైర్మెన్ మన్నే సతీష్, కోఆర్డినేటర్ నవీన్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ నర్రబాలు తదితరులు పాల్గొన్నారు.

# రూల్స్ కు విరుద్ధంగా నడుపుతున్న ఇసుక లారీలపై కేసులు నమోదు

**మోటార్ వాహన చట్టం ప్రకారం 182 కేసులు 1,65,140 రూపాయల జరిమానా విధింపులి**

**రాత్రి సమయాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా నిర్వహిస్తాంలి**

**రూల్స్ అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తాం**

**జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐ పి ఎస్**





ములుగు, మే 17, వార్త మిర్రర్, ములుగు జిల్లా పరిధి మొత్తంలో వాహనాలు, ఇసుక రవాణా చేస్తున్న లారీలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు ఆకస్మిక వాహనాల తనిఖీ చేయడం జరిగింది.ఎవరైతే వాహనాలు రూల్స్ కు విరుద్ధంగా నడుపుతున్నారు వారిపైన భారీ మొత్తంలో కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డుకి ఇరువైపులా అక్రమంగా లారీలను ఆపి ఉంచడం అతివేగంతో వాహనాలను నడపడం వలన సామాన్య ప్రయాణికులు మృత్యువాత పడుత ఎన్నందున ఎస్పీ ములుగు జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తాన్ని హై అలెర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ:- ఇకపై జిల్లా మొత్తంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముఖ్యంగా ఇసుక లారీలను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు చేయడం జరుగుతుందని ఎవరైనా ఇసుక లారీలను రోడ్డుకు ఇరువైపులా అనుమతి లేకుండా ఆపిన చట్ట విరుద్ధంగా ఇసుక రవాణా చేసిన రోడ్డు నియమాలను పాటించకుండా అతివేగంతో ప్రయాణించిన ఉపేక్షించేది లేదని వారి పైన చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల






భద్రాద్రి కొత్తగూడెం, మే 17, వార్త మిర్రర్,బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల చట్టాల అమలు వంటి అంశాల్లో తీసుకొంటున్న చర్యలపై జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాల ద్వారా బాలలకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. వీరికి పూర్తిస్థాయిలో సంరక్షణ అందించి ప్రయోజకులను చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల భద్రత శ్రేయస్సుకు సంబంధించి ప్రభావితం చేసే సమస్యలపై కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓపెన్ షెల్టర్స్‌లో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించాలని, ఎవరూ ముందుకురాని అనాథలను బాలల గృహాలలో పూర్తి సంరక్షణ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలన్నారు. పిల్లల సంరక్షణ, రక్షణ చట్టంలో పొందుపరిచిన బాలల హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.బాలల రక్షణ,సంరక్షణ, బాల్యవివాహాల నిరోధం, బాల కార్మికుల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, డిడబ్ల్యూఓ విజేత, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, సంక్షేమ సమితిసభ్యులు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని అధికారులు సిబ్బంది



చందంపేట మే 17 వార్తా మిర్రర్ :రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీరు అందించాలని ఉద్దేశంతో వేల కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ మంచినీటి పథకాన్ని గత ప్రభుత్వం తీసుకొచ్చింది.దీనికోసం వేల కోట్లు రూపాయాలను వెచ్చించింది. ప్రజల కోసం ఇంత ఖర్చు చేసిన అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధా గా మారుతుంది. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా సర్కార్ పథకాలకు శ్రీకారం చుడుతుంటే క్షేత్ర స్థాయిలో మాత్రం వీటి ఫలితాలు ఆశాజనకంగా లేకుండా పోతున్నాయి. మిషన్ భగీరథ పైప్ పగిలి నీరు వృధాగా పోతున్న పట్టించుకునే వారు కరువైన ఘటన. చందంపేట మండలంలోని కాత్రావత్ తండా, చిత్రియాల గ్రామాల మధ్యలో ప్రధాన రహదారి పక్కన చోటుచేసుకుంది.మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోయి మిషన్ భగీరథ నీళ్ల రోడ్డుపై వృధాగా చుట్టుపక్క ఆయా గ్రామాల ప్రజలు నీరు అందక నానా తంటాలు పడుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మిషన్ భగీరథ అధికారులకు, పాలకులకు గ్రామస్తులు తెలియజేసిన ప్రజలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో ప్రస్తుతం బావిలలో నీళ్ళు ఎండిపోయి నీటి కష్టాలు ఎదుర్కొంటున్నమని , అలాంటి సమయంలో మిషన్ భగీరథ నీటిని వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు.ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు పైప్ లైన్ మరమ్మత్తు చేసి నీటిని వృధాగా పోకుండా చేయాలని, నీరు అందని గ్రామాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు...

# అకాల వర్షాలకు ధాన్యం కొట్టుకపోతున్నా కొనరా



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 17రాష్ట్రంలో అకాల వర్షాలు పడడంతో కల్లాలలో ధాన్యం తడిసి పోయి , కల్లాల్లో కొట్టుకు పోతుందని ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ్మారెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరికోతలు ప్రారంభమై నెల 15 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ధాన్యం కొనుగోలు చేయకపోవడం విచారకరమన్నారు. ఒక పక్క రాష్ట్రంలో అకాల వర్షాలు పడడంతో కల్లాలలో ధాన్యం తడిసి పోతుంది. క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులు హాయిగా కూర్చొని పెరుగన్నం తింటారు అని చెప్పారు. కానీఇప్పుడు పెరుగన్నానికి బదులు పురుగుల మందు అన్నం తినాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఇప్పటివరకు జిల్లాలో 6.28 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నారని, ఈ లెక్కన సగం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేయాలన్నారు. బిజెపి రంగారెడ్డి అధ్యక్షులు బొక్క నరసింహ్మారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాను కూరగాయల జోనుగా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ప్రకటిస్తామని తెలిపి నేటి వరకు కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సన్న వడ్లను కూడా ప్రభుత్వ కొనుగోలు చేయాలని, వ్యవసాయ శాఖ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బూడిద నర్సింహ్మారెడ్డి, నాయకులు అశోక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికలు తర్వాత వైసీపీ నేతల దాడులు దారుణం - బిజెపి ఉత్తరం అభ్యర్థి పి విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం, వార్త మిర్రర్ విశాఖలో ఎన్నికలు తర్వాత వైసీపీ నేతలు దాడులు చేయడం దారుణం అని మాజీ ఎమ్మెల్యే, బిజెపి ఉత్తరం అభ్యర్థి పి విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం సీతమ్మధారలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విశాఖలో మంచి సంస్కృతిని వైసీపీ సర్వనాశనం చేస్తుందని విమర్శించారు. బర్మా క్యాంప్ లోని ధనలక్ష్మి కుటుంబం టీడీపీ, బీజేపీకి ఓటు వేశారని వైసీపీ నాయకులు దాడి చేశారని ఆరోపించారు. వైసీపీకి ఓటు వేయలేదని దాడి చేస్తే పోలీసులు కుటుంబ గొడవలని తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. వైసీపీ గుండాలకు రోజులు ముగిశాయని, ఈ దాడిని సీపీ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.ఈ సంఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ధనలక్ష్మి కుటుంబం పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనసేన ఉత్తర ఇంచార్జి పసుపులేటి ఉషా కిరణ్, బాధితులు ధనలక్ష్మి, నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గౌడ సామాజిక వర్గం రాజకీయ ప్రాబల్యాన్ని ప్రదర్శించాలి

**తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ పిలుపు**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గౌడ సామాజిక వర్గం రాజకీయ ప్రాబల్యాన్ని ప్రదర్శించాలని, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గౌడ్ అన్నలు రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదిగినప్పుడే కుల సమాజం నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతుందని, అందుకు తొలి అడుగులు గ్రామస్థాయిలో వార్డు మెంబర్ నుంచే ప్రారంభించాలని పిలుపునిచ్చాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా గౌడన్నలు అత్యధిక సంఖ్యలో పోటీలో నిలబడి గెలవాలని పిలుపునిచ్చారు. గౌడ సామాజిక వర్గం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుకు లోను కావడం పాలకులే కారణమని, అందుకు రాబోయే రోజులలో ఆయా రాజకీయ పార్టీలకు సమాదానాంగా రాజకీయ వ్యవస్థను నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, గౌడ సామాజిక వర్గం ఎంత బలంగా ఉన్నా గౌడ సంక్షేమానికి ప్రభుత్వాల దగ్గర మోకరిల్లాల్సి వస్తుందని అన్నారు గౌడన్నల కోసం సేఫ్టీ మోకులు అందించాలని ప్రభుత్వాలని మొరపెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో నీరా సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేదని అన్నారు రాజకీయంగా గౌడన్నలు ప్రభుత్వం మన చేతిలో ఉన్నప్పుడే గౌడ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

# ఎస్‌బీఐలో భారీ ఆదాయాన్ని అందించే 5 పథకాలు.. త్వరలో రెండు స్కీమ్స్ క్లోజ్

దేశంలోని అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అనేక పథకాల ద్వారా ప్రజలు సంపాదించడానికి అనేక అవకాశాలను అందిస్తుంది. బ్యాంక్ సాధారణ కస్టమర్లు, సీనియర్ సిటిజన్ల కోసం ఎస్‌బీఐ అమృత్ కలాష్, ఎస్‌బీఐ వీకేర్, ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్, ఎస్‌బీఐ సర్వోత్తం వంటి విభిన్న ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాలను అందిస్తోంది...%దేశంలోని అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అనేక పథకాల ద్వారా ప్రజలు సంపాదించడానికి అనేక అవకాశాలను అందిస్తుంది. బ్యాంక్ సాధారణ కస్టమర్లు, సీనియర్ సిటిజన్ల కోసం ఎస్‌బీఐ అమృత్ కలాష్, ఎస్‌బీఐ వీకేర్, ఎస్‌బీఐ గ్రీన్ డిపాజిట్, ఎస్‌బీఐ సర్వోత్తం వంటి విభిన్న ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకాలను అందిస్తోంది. ఈ ప్రత్యేక డిపాజిట్లు పదవీకాలం, మొత్తం, పెట్టుబడిదారుడిపై ఆధారపడి ఉంటాయి. విశేషమేమిటంటే వీటిలో రెండు పథకాలు కూడా త్వరలో క్లోజ్ కాబోతున్నాయి. ఎస్‌బీఐ పథకాలు పెట్టుబడిదారులకు ఎలా, ఎంత ఆదాయాన్ని అందిస్తున్నాయో తెలుసుకుందాం ఎస్‌బీఐ అమృత్ కలాష్: సాధారణ ఎస్‌బీఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ పోలిస్తే ఎస్‌బీఐ అమృత్ కలాష్ స్పెషల్ ఎఫ్‌డీ పెట్టుబడిదారులకు అధిక రాబడిని ఇస్తుంది. అమృత్ కలాష్‌లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2024. ఈ పథకం పెట్టుబడిదారులకు 7.10 శాతం రాబడిని ఇస్తుంది. అలాగే పథకం కాలవ్యవధి 400 రోజులు. సీనియర్ సిటిజన్లు ఈ పథకంలో 0.50 శాతం అంటే 7.60 శాతం ఎక్కువ రాబడిని పొందుతారు. ఈ పథకం 31 మార్చి 2024 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐకి చెందిన వీకేర్ స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌లో సీనియర్ సిటిజన్లు మాత్రమే పెట్టుబడి పెట్టగలరు. ఈ పథకంలో సీనియర్ సిటిజన్లు 5 నుండి 10 సంవత్సరాల కాలానికి అధిక రాబడిని పొందుతారు. %హాదీ× ఔవఝుతీవ%లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ మార్చి 31, 2024. ఎస్‌బీఐ సీనియర్ సిటిజన్లకు 0.50 శాతం ఎక్కువ రాబడిని ఇస్తోంది. రెగ్యులర్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు 3.50 శాతం, 7.50 శాతం మధ్య మారుతూ ఉంటాయి. ఎస్‌బీఐ వీకేఆర్ స్పెషల్ ఎఫ్‌డీపై బ్యాంక్ 7.50 శాతం రాబడిని ఇస్తుంది. ఎస్‌బీఐ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్: గ్రీన్ డిపాజిట్ పథకం కింద సీనియర్ సిటిజన్లు 1111 రోజులు, 1777 రోజుల కాలవ్యవధిలో 7.15 శాతం రాబడిని పొందవచ్చు. 2222 రోజుల కాలానికి రిటైల్ డిపాజిట్లపై బ్యాంక్ 7.40 శాతం రాబడిని ఇస్తోంది. సాధారణ కస్టమర్‌లు 1111 రోజులు, 1777 రోజుల వ్యవధిలో 6.65 శాతం సంపాదించవచ్చు. 2222 రోజుల కాలవ్యవధికి రిటైల్ డిపాజిట్లపై బ్యాంక్ 6.40 శాతం ఆఫర్




చేస్తోంది. ఈ పథకం బ్రాంచ్ నెట్‌వర్క్ ద్వారా అందుబాటులో ఉంది. అలాగే త్వరలో యోనో (%ూచీూ%), ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు (%×చీదీ%) వంటి ఇతర డిజిటల్ ఛానెల్‌ల ద్వారా అందుబాటులో ఉంటుంది. ఎస్‌బీఐ ఉత్తమమైనది మైనర్లు, ఎన్‌ఆర్‌ఐలు ఎస్‌బీఐ బెస్ట్ టర్మ్ డిపాజిట్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టలేరు. ఎస్‌బీఐ బెస్ట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద, బ్యాంక్ రెండేళ్ల కాలవ్యవధికి 7.4 శాతం వడ్డీని అందిస్తుంది. ఏడాది కాలానికి వడ్డీ రేటు 7.10 శాతం. సీనియర్ సిటిజన్లకు 0.50 శాతం ఎక్కువ వడ్డీ లభిస్తుంది. సీనియర్ సిటిజన్లు రెండేళ్లలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7.9 శాతం వడ్డీని పొందుతారు. వారు ఒక సంవత్సరం పాటు బ్యాంకులో 7.6 శాతం వడ్డీని పొందుతారు. రిటైల్ కస్టమర్ల కోసం కనీస డిపాజిట్ మొత్తం రూ. 15.01 లక్షలు, ఎస్‌బీఐ బెస్ట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ కింద కనీస మొత్తం రూ. 2 కోట్ల వరకు ఉంటుంది. ఎస్‌బీఐ బెస్ట్ టర్మ్ డిపాజిట్ కింద బల్క్ డిపాజిట్లను బ్యాంక్ అనుమతించింది. డిపాజిట్ మొత్తం రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్య ఉంటుంది. ఎస్‌బిఐ యాన్యుటీ స్కీమ్‌లో ఒక్కసారి మాత్రమే పెట్టుబడి పెట్టాలి. ఆ తర్వాత కస్టమర్‌కు ప్రతి నెలా వడ్డీతో పాటు అసలు మొత్తం అందుకుంటారు. ఈ వడ్డీని ప్రతి మూడు నెలలకు ఒకసారి ఖాతాలో మిగిలి ఉన్న మొత్తంపై లెక్కించబడుతుంది. ఎస్‌బీఐ యాన్యుటీ పథకంలో పొందే వడ్డీ ఎఫ్‌డీకి సమానం. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

# దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వాడుతున్నారో తెలుసా? నివేదికలు చూస్తే షాకవుతారు

దేశాన్ని కార్బన్ రహితంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. జీరో కార్బన్ ప్రయత్నాలలో భాగంగా దేశంలోని అనేక పెద్ద కంపెనీలు హైడ్రోజన్ ఇంధనంపై పనిచేస్తున్నాయి. అయితే దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వినియోగిస్తారో తెలుసా? ఈ విషయం తెలిస్తే మీరు కూడా షాక్ అవుతారు. దేశంలో ప్రతి సెకనుకు డీజిల్ పొగగా మారుతోంది. వాస్తవానికి డీజిల్. దేశాన్ని కార్బన్ రహితంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారు. జీరో కార్బన్ ప్రయత్నాలలో భాగంగా దేశంలోని అనేక పెద్ద కంపెనీలు హైడ్రోజన్ ఇంధనంపై పనిచేస్తున్నాయి. అయితే దేశంలో ప్రతి సెకనుకు ఎంత డీజిల్ వినియోగిస్తారో తెలుసా? ఈ విషయం తెలిస్తే మీరు కూడా షాక్ అవుతారు. దేశంలో ప్రతి సెకనుకు 2700 లీటర్లకు పైగా డీజిల్ పొగగా మారుతోంది. వాస్తవానికి డీజిల్, పెట్రోల్ వినియోగం డేటాను ప్రభుత్వ జాతీయ గణాంకాల కార్యాలయం విడుదల చేసింది. ఇందులో కార్సిన్ వినియోగానికి సంబంధించిన నివేదికను కూడా సమర్పించారు. ప్రభుత్వం ఎలాంటి డేటాను సమర్పించిందో కూడా తెలుసుకుందాం. కిరోసిన్ వినియోగం 26 శాతం తగ్గింది: 2013-14, 2022-23 మధ్య సంవత్సర ప్రాతిపదికన దేశంలో కిరోసిన్ లేదా కిరోసిన్ నూనె వినియోగంలో 26% భారీ క్షీణత ఉంది. స్వచ్ఛ ఇంధనాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఇందుకు ప్రధాన కారణం. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (%చీూ%) విడుదల చేసిన డేటా ఎనర్జీ స్టాటిస్టిక్స్ ఇండియా 2024 ప్రకారం.. దేశంలో ఇంధనంగా ఉపయోగించే కిరోసిన్ వినియోగంపై ఇటీవలి ఇంధన విధానాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2013-14 నుండి 2022-23 వరకు వార్షిక ప్రాతిపదికన (%జూ+=%) కిరోసిన్ వినియోగం 25.78 శాతం తగ్గిందని డేటా చూపుతోంది. ఇందులో నిరంతర క్షీణత ఉంది. అన్ని పెట్రోలియం ఉత్పత్తులలో %ుణూ% (డీజిల్) వినియోగం మునుపటి సంవత్సరంతో పోలిస్తే 2022-23లో 12.05 శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. మొత్తం ఇంధన వినియోగంలో డీజిల్ అత్యధికంగా 38.52 శాతం వాటాను కలిగి ఉంది. గతేడాదితో పోలిస్తే పెట్రోల్ వినియోగం 13.38 శాతం, పెట్ కోక్ వినియోగం 28.68 శాతం పెరిగింది. 2021-22లో డీజిల్ వినియోగం 7.66 కోట్ల టన్నులు. ఇది 2022-23లో 12.05 శాతం



పెరిగి 8.59 కోట్ల టన్నులకు చేరుకుంది. అంటే దేశంలో ప్రతి సెకనుకు 2700 లీటర్లకు పైగా డీజిల్ వాడుతున్నారు. సహజ వాయువు డేటాసహజవాయువు వినియోగంలో కాలక్రమేణా హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయని నివేదిక పేర్కొంది. డేటా ప్రకారం.. 2022-23లో ఇంధన అవసరాల కోసం సహజ వాయువు వినియోగం 7.7 శాతం క్షీణించి 36,383 బిలియన్ క్యూబిక్ మీటర్లకు (బిసిఎం) చేరుకుంది. 2021-22లో ఇది 39,414 బిలియన్ క్యూబిక్ మీటర్లు. అదేవిధంగా ఇంధనేతర ప్రయోజనాల కోసం సహజ వాయువు వినియోగం 2021-22లో 22,077 %దీజవీ% నుండి 2022-23లో 22,319 %దీజవీ%కి 1.1 శాతం స్వల్ప పెరుగుదలతో పెరిగింది. విద్యుత్ వినియోగం ఎరువుల పరిశ్రమలో సహజవాయువు గరిష్ట వినియోగం 32.35 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. దీని తర్వాత రోడ్డు రవాణాతో సహా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (20.06 శాతం) ఉంది. 2012-13లో అంచనా వేసిన విద్యుత్ వినియోగం 8,24,301 గిగావాట్ అవర్ (జిడబ్ల్యుహెచ్) నుంచి 2021-22లో 12,96,300 గిగావాట్లకు పెరిగిందని నివేదిక పేర్కొంది. వార్షిక ప్రాతిపదికన ఇది 5.16 శాతం పెరిగింది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

# టీఎం ఫాస్టాగ్ ఉందా..? ఫాస్టాగ్ మూసేయాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే

పేటీఎం పేమెంట్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ వినియోగంపై తన వైఖరిని స్పష్టం చేసింది . దీని ప్రకారం వినియోగదారులు తమ వ్యాలెట్‌లో అందుబాటులో ఉన్న బ్యాలెన్స్ వరకు ఎనేబుల్ చేసిన టోల్, పార్కింగ్ వ్యాపారుల వద్ద చెల్లించడానికి ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. అయితే పేటీఎం ఫాస్టాగ్స్‌లో టాప్‌అప్‌లు మాత్రం అందుబాటులోఉండవు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన పాత ఫాస్టాగ్ నుంచి మరొక బ్యాంక్ నుండి పొందినా కొత్త ఫాస్టాగ్‌కు క్రెడిట్ బ్యాలెన్స్ బదిలీ ఫీచర్ అందుబాటులో లేదు. పేటీఎంపై ఆర్‌బీఐ తీసుకున్న చర్యలు అమల్లోకి వచ్చిన విషయం విధితమే. ముఖ్యంగా మార్చి 15 నుంచి కొత్త డిపాజిట్ల అంగీకార గడువు అమలులోకి వచ్చినందున పేటిఎమ్ పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లు తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాల సమితిని విడుదల చేసింది. ఈ ఎఫ్ఏక్యూలు పేటీఎం బ్యాంక్ వెబ్ సైట్లో ప్రచురించారు. అలాగే పేటీఎం పేమెంట్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ వినియోగంపై తన వైఖరిని స్పష్టం చేసింది . దీని ప్రకారం వినియోగదారులు తమ వ్యాలెట్‌లో అందుబాటులో ఉన్న బ్యాలెన్స్ వరకు ఎనేబుల్ చేసిన టోల్, పార్కింగ్ వ్యాపారుల వద్ద చెల్లించడానికి ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. అయితే పేటీఎం ఫాస్టాగ్స్‌లో టాప్‌అప్‌లు మాత్రం అందుబాటులోఉండవు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన పాత ఫాస్టాగ్ నుంచి మరొక బ్యాంక్ నుండి పొందినా కొత్త ఫాస్టాగ్‌కు క్రెడిట్ బ్యాలెన్స్ బదిలీ ఫీచర్ అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో పేటీఎం ఫాస్టాగ్‌ను ఎలా మూసేయాలో? తెలుసుకుందాం. పేటీఎం ఫాస్టాగ్ మూసేయడానికి సూచనలుపేటీఎం యాప్‌ను తెరిచి సెర్చ్ మెనూలో "ఫాస్ట్ ట్యాగ్ నిర్వహణను ఎంచుకోవాలి. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్టాగ్‌కు లింక్ చేయబడిన అన్ని వాహనాల జాబితా వస్తుంది. ఇప్పుడు ఆ పేజీకు సంబంధించిన కుడి ఎగువ విభాగంలో "క్లోజ్ ఫాస్ట్యాగ్ ఎంపిక"ని ఎంచుకోవాలి. ఫాస్ట్ ట్యాగ్ మూసేయాలనుకునే వాహనాన్ని ఎంచుకోవాలి. అనంతరం ప్రొసీడ్‌పై క్లిక్ చేయాలి. కన్ఫర్మేషన్ మెసేజ్ స్క్రీన్‌పై బ్లింక్




అవుతుంది. ఇప్పుడు మీ ఫాస్టాగ్ 5-7 పని దినాలలో మూసివేస్తారు. అమల్లోకి కొత్త నిబంధనలు పేటీటం పేమెంట్స్ బ్యాంక్ ప్రస్తుతం ఉన్న బ్యాలెన్స్‌ల నుంచి నిధులను ఉపసంహరించుకోవడంపై ఎలాంటి పరిమితులు లేవని తెలిపింది. ఖాతాలు, వ్యాలెట్స్‌లో ఇప్పటికే ఉన్న బ్యాలెన్స్‌లు సురక్షితంగా ఉన్నాయని ఆర్బీఐ పేర్కొన్న నేపథ్యంలో డిపాజిట్ చేసిన నిధుల భద్రతకు సంబంధించిన ఆందోళనలను తగ్గిస్తుంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యతను నిపుణులు సూచిస్తున్నప్పటికీ పేటీఎంలో ఉన్న నగదు సురక్షితంగా ఉంది. అయితే వీలైనంత త్వరగా మన సొమ్మును విత్‌డ్రా చేసుకోవడం ఉత్తమమని నిపుణుల వాదన. ముఖ్యంగా బ్యాంకింగ్ నిబంధనలకు అనుగుణంగా సొమ్ముపై పూర్తి బాధ్యత ఖాతాదారుడికే ఉంటుంది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

# మోడీ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. పెట్రోల్, డీజిల్‌పై రూ.15 తగ్గింపు

ఇటీవల పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. 2 రూపాయల మేర ధరను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలపై రెండు రూపాయల మేర తగ్గిస్తే లక్ష్యద్వీప్‌లో మాత్రం ఏకంగా రూ.15 వరకు తగ్గింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనవరి 24న లక్షద్వీప్‌లో పర్యటించారు. ఇటీవల పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. 2 రూపాయల మేర ధరను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలపై రెండు రూపాయల మేర తగ్గిస్తే లక్ష్యద్వీప్‌లో మాత్రం ఏకంగా రూ.15 వరకు తగ్గింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనవరి 24న లక్షద్వీప్‌లో పర్యటించారు. అక్కడ మోడీ బీచ్ కొన్ని చిత్రాలను పంచుకున్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, లక్షద్వీప్‌ను సందర్శించాలని ప్రజలను కూడా విజ్ఞప్తి చేశారు. దీని తర్వాత, ఇప్పుడు ప్రభుత్వ సంస్థ ఇండియన్ ఆయిల్ శనివారం ఒక పెద్ద నిర్ణయం తీసుకుంది. లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు ఏకంగా రూ.15.3 తగ్గించింది. ఇప్పటివరకు ఇదే అతిపెద్ద తగ్గింపు. ఇండియన్ ఆయిల్ ద్వీపం కోసం ఇంధనాలపై అదనపు పన్నులు విధించింది. కవరత్తి, మినికైలో మౌలిక సదుపాయాలపై ఖర్చును తిరిగి పొందేందుకు ఈ పన్నులు విధించబడ్డాయి. ఇక్కడ ఇంధనానికి డిమాండ్ చాలా తక్కువగా ఉండటం, మారుమూల దీవులకు రవాణా చేయడానికి ఖర్చు ఎక్కువగా ఉండటంతో ఈ పన్నులు కూడా విధింపు ఉంది. గత మూడేళ్లలో లీటరుకు రూ.6.9 చొప్పున పన్ను వసూలు చేశారు. ఇప్పుడు ఖర్చులు పూర్తిగా రికవరీ అయినందున, పెట్రోల్, డీజిల్ ధరల నుండి ఈ పన్ను తీసివేస్తోంది. అన్ని దీవులలో ధరను సమం చేయడానికి లీటరుకు రూ.7.6 మార్జిన్ ఇప్పటికీ అందుబాటులో




ఉందని చమురు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆండ్రోట్, కల్పేని దీవుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.15.30 తగ్గాయి. అదే సమయంలో కవరత్తి, మినికాయ్ దీవులలో ధరలు 5.2 రూపాయలు తగ్గాయి. కవరత్తి, మినీకాయ్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.105.94 నుంచి రూ.100.75కి తగ్గింది. ఆండ్రోట్, కల్పేనిలో లీటరు ధర రూ.116.13 నుంచి రూ.100.75కి తగ్గింది. అలాగే కవరత్తి, మినీకాయ్‌లో లీటరు డీజిల్ ధర రూ.110.91 నుంచి రూ.95.71కి, ఆండ్రోట్, కల్పేనిలో లీటర్ రూ.111.04 నుంచి రూ.95.71కి తగ్గాయి. కొనుగోలు చేసిన మెడిసిన్ నకిలీవా? అది నిజమైనవా?

# విశాఖలో ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. జూన్ 9 న ముఖ్యం మంత్రి గా జగన్



విశాఖపట్నం వార్త మిర్రర్ కంచరపాలెం ఘటనకు, రాజకీయాలకు సంబంధం లేదులిమీ స్వార్థ రాజకీయాల కోసం ఉత్తరాంధ్ర ప్రశాంతతను చెడగొట్టొద్దు. ఒక వేళ రాజకీయ ప్రమేయం ఉంటే ఎవర్నైనా ఉపేక్షించవద్దు-: మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ. ప్రపంచ స్థాయిలో విశాఖ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అటువంటి వాతావరణాన్ని చెడగొట్టవద్దు. ఈ ప్రాంత శాంతిభద్రతలు కాపాడుకోవాల్సిన బాధ్యత, అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంఏ ప్రాంతంలో అధికారులను మార్చారో అక్కడే అల్లర్లు జరిగాయి: ఎన్నికల కమిషన్ నియమించిన ఓ రిటైర్డ్ పోలీసు అధికారి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల మేం గవర్నర్‌ని కలిసి ఫిర్యాదు చేశాం. ఏదైనా ఫిర్యాదు వస్తే దాన్ని క్షుణ్ణంగా పరిశీలించకుండానే చర్యలు తీసుకుని అధికారులను మార్చారు. ఏ ప్రాంతంలోనైతే జిల్లా అధికారులను మార్చారో ఆ ప్రాంతంలోనే అల్లర్లు చెలరేగాయి. జరిగిన సంఘటనలపై ముందస్తుగా కానీ, ఆ తర్వాత కానీ ఆలోచన చేయలేదనే అంశంపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ని కోరాం. ఇలాంటి సున్నితమైన సమయాల్లో ఒక అధికారిని నియమించే ముందు, ఆ అధికారి పూర్వాపరాల గురించి కూడా తెలుసుకోవాలి. గతంలో ఆ అధికారి ఉద్యోగ బాధ్యతల్లో ఎలా పనిచేశారు.. ఎటువంటి సంఘటనలు జరిగాయో కూడా పరిగణలోకి తీసుకోవాలి. అలా చేయకపోవడం వల్ల, తొందరపాటు నిర్ణయాల వల్ల ఈ అల్లర్లు జరిగాయని మేం చెప్పాం ఆ అంశంపై గవర్నర్‌తో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేశాం. ఆ తర్వాత వారు తీసుకున్న చర్యలు కూడా మీరంతా చూశారు. రాబోయే ఐదేళ్లు మళ్లీ పరిపాలించాల్సింది వైఎస్సార్సీపీనే కాబట్టి.., అలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదని మేం భావించాం. అందరూ శాంతియుత వాతావరణంలో, సోదరభావంతో మెలగాలని మేం ఎప్పుడూ కోరుకుంటాం. 175 సీట్లకు 175 సీట్లు సాధించే దిశగా అడుగులు వేశాం. అన్ని సీట్లలోగెలుస్తాం. అధికారులెవరైనా చట్టానికి లోబడి పరిపాలన చేయాలి కానీ పక్షపాత ధోరణితో ఉండకూడదు. జగన్ గారి ప్రమాణస్వీకారం తర్వాత రుషికొండ భవనాలు ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తాం రుషికొండలో కట్టినవి అధికారిక భవనాలు. ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వాటిని ఏంచేయాలోనిర్ణయిస్తాం. ముఖ్యమంత్రి గారి అధికారిక నివాసంగా ఉంచాలా లేదా ముఖ్యమంత్రి గారి పరిపాలన భవనంగా పెట్టాలా అనేది నిర్ణయం తీసుకుంటాం. ఆ కట్టడాలన్నీ ప్రభుత్వానివి..ఎవరి సొంతం కాదు. బొత్స సత్యనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి గారి భవనాలు కావవి. ఓడిపోతారని తెలిసే.. మహానాడు రద్దు, టీడీపీ మహానాడును ఎవరైనా క్యాన్సిల్ చేస్తారా? అక్కడ విషయం లేదు కాబట్టే క్యాన్సిల్ చేశారు. నిజంగా వాళ్లే గెలిచేటట్లయితే ఆ మహానాడును ఇంకా హంగామాగా చేసేవాళ్లే కదా? నీరసపడిపోయి, డీలా పడిపోయి క్యాన్సిల్ చేసి ఉంటారు. అది వారి పార్టీ వ్యవహారం..దానిపై నేను కామెంట్‌చేయదలుచుకోలేదు. కేంద్రంలో మన రాష్ట్రంపై ఆధారపడే ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నాఒక బాధ్యత కలిగిన పౌరుడిగా కేంద్రంలో స్థిరమైన ప్రభుత్వం రావాలనే కోరుకోవాలి. కానీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మనపై, మా పార్టీపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో రావాలనికోరుకుంటున్నా విశాఖ రాజధానిగా మేం మేనిఫెస్టోలో పెట్టాం. ప్రజాతీర్పును కోరాం. టీడీపీ విశాఖ రాజధాని అనే అంశాన్నే తన మేనిఫెస్టోలో పెట్టలేదు. ప్రజాతీర్పు వచ్చిన తర్వాత..మేం న్యాయస్థానాలను కూడా కోరతాం. ప్రజాతీర్పు కూడా అనుకూలంగా ఉందని చెప్తాం. స్వార్థపూరితంగా కొందరున్యాయస్థానాలకు వచ్చి అడ్డుకోవాలని చూస్తారు..పెద్దమనసుతో ప్రజల అభిప్రాయాన్ని గమనించాలని విన్నవిస్తాం. అభివృద్ధిని ఆటంకపరుస్తున్న రాష్ట్ర ద్రోహుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరతాం టీడీపీ వాళ్లు భ్రమల్లో ఉంటే.. ఉండనివ్వండి, తినబోతూ రుచి ఎందుకు..? మరో నాలుగు రోజులు పోతే ఫలితాలే వస్తాయి కదా? టీడీపీనే వస్తుందని ఎవరైనా భ్రమల్లో ఉంటే ఉండనివ్వండి. దానికి మేమెందుకు కామెంట్ చేయాలి? దేశంలో బ్రహ్మాండమైన సీట్లతో జూన్9న జగన్ గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు.

# ఈనెల 25న గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

## ప్రిన్సిపాల్ వెంకటమ్మ



మిర్యాలగూడ మే 17:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ మండలం అవంతిపురం లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 25న స్పాట్ అడ్మిషన్‌నిర్వహిస్తున్నట్లు గురుకులాల ప్రిన్సిపాల్ టి వెంకటమ్మ తెలిపారు. గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివి పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఇతర ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎస్టీ, ఎస్టీ బీసీ, ఓసి విద్యార్థులకు పదవ తరగతిలో సాధించిన జిపిఏ ప్రాతిపదికన అడ్మిషన్లు కోసం హాజరు కావాలన్నారు. కౌన్సిలింగ్ కు హాజరుగాని విద్యార్థులు తమ తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావడమే కాకుండా రెండు సెట్లు జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకొని ఈనెల 25న ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. ఎంపీసీ, బైపిసి, ఎంఇసి, సిఇసి, ఆర్ట్స్ హెచ్ఈసి, గ్రూప్ లలో ఉన్న ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్ జరుగుతాయని తెలిపారు. ఈనెల 23న బాలురకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల అవంతిపురంలో స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




# ఎన్నికలు తర్వాత వైసీపీ నేతల దాడులు దారుణం - బిజెపి ఉత్తరం అభ్యర్థి పి విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం, వార్త మిర్రర్ విశాఖలో ఎన్నికలు తర్వాత వైసీపీ నేతలు దాడులు చేయడం దారుణం అని మాజీ ఎమ్మెల్యే, బిజెపి ఉత్తరం అభ్యర్థి పి విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం సీతమ్మధారలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విశాఖలో మంచి సంస్కృతిని వైసీపీ సర్వనాశనం చేస్తుందని విమర్శించారు. బర్మా క్యాంప్ లోని ధనలక్ష్మి కుటుంబం టీడీపీ, బీజేపీకి ఓటు వేశారని వైసీపీ నాయకులు దాడి చేశారని ఆరోపించారు. వైసీపీకి ఓటు వేయలేదని దాడి చేస్తే పోలీసులు కుటుంబ గొడవలని తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. వైసీపీ గుండాలకు రోజులు ముగిశాయని, ఈ దాడిని సీపీ దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ధనలక్ష్మి కుటుంబం పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనసేన ఉత్తర ఇంచార్జి పసుపులేటి ఉషా కిరణ్, బాధితులు ధనలక్ష్మి, నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.







# స్టైలిష్‌గా

వివాహ వేడుకలకు ఎప్పుడూ ఒకే విధంగా ముస్తాబు అవడం బోర్ అనిపించినవారు ప్రయోగాత్మకంగా కొన్ని మార్పులు చేసుకోవచ్చు. రిసెప్షన్ మొదలుకొని సంగీత్, హల్దీ, బ్రైడల్‌షవర్ .. అంటూ పెళ్లి వరకు ఈ వింటర్ సీజన్‌లో జరిగే ఒక్కో వేడుకకు ఒక్కో స్పెషల్ డ్రెస్‌తో స్టయిలిష్‌గానూ, అందంగానూ కనిపించేలా వస్తున్న డిజైన్స్‌ని ఇలా ఫాలో అయిపోవచ్చు.

**లాంగ్ కోట్ :** శీతాకాలం వెల్వెట్ లేదా బ్రొకేడ్ ఎంబ్రాయిడరీ లాంగ్ కోట్స్ అన్ని వేడుకల్లో డ్రెస్సుల మీదకు ధరించవచ్చు. చలి నుంచి రక్షణతో పాటు ఇండోవెస్ట్రన్ లుక్‌తో మెరిసిపోతారు.

**ఎంబ్రాయిడరీ ఫ్రాక్ స్టైల్ :** డ్రెస్సింగ్ గ్రాండ్‌గా ఉండాలనుకునేవారు ప్లెయిన్ పట్టు క్లాత్‌కి ఎంబ్రాయిడరీతో తీర్చిదిద్దుకోవచ్చు. లెహంగా, ఫ్రాక్, దుపట్టా పూర్తి ఎంబ్రాయిడరీ వేడుకలో రిచ్ లుక్‌ను సొంతం చేస్తుంది.

**పట్టు కుర్తా లెహంగా :** లాంగ్ స్లీవ్స్ కుర్తా, లెహంగా, దుపట్టా పట్టు కాంబినేషన్‌తో డిజైన్ చేయించుకుంటే వేడుకలో ప్రత్యేకంగా కనిపిస్తారు. ఐదురోజులు జరిగే పెళ్లి వేడుకకు ఏదో ఒకరోజు మీదైన ప్రత్యేకతను చూపించవచ్చు.

### శారీ స్టైల్

ఒకేతరహాలో చీరకట్టు ప్రత్యేకత ఏముంది అనుకునేవారు లాంగ్ జాకెట్స్ లేదా సైడ్ కుచ్చుల అలంకరణతో స్టైలిష్ లుక్ తీసుకురావచ్చు.

### కట్టులో ప్రత్యేకత

ఫ్లోరల్ డిజైన్స్ ఏ సీజన్‌కైనా బాగా నప్పుతాయి. సిల్క్ ఫ్లోరల్ శారీని ప్లెయిన్ వడ్డాణంతో కలిపి, అందంగా రాప్ చేస్తే.. వేడుకలో హైలైట్‌గా నిలవచ్చు.

### కుర్తా పైజామా

క్యాజువల్ వేర్‌గా ఉండే ఈ డ్రెస్‌ను ఎంబ్రాయిడరీ, కలర్ కాంబినేషన్‌తో వెడ్డింగ్ ఔట్‌ఫిట్‌గా మార్చేయవచ్చు.

### ధోతీ టాప్

ఎంబ్రాయిడరీ లాంగ్ స్లీవ్స్ టాప్, బాటమ్‌గా ధోతీ ప్యాంట్ వేడుకలో స్పెషల్ లుక్‌తో ఆకట్టుకునేలా చేస్తుంది. ధోతీ, టాప్‌లకు చిన్న జరీ అంచు వచ్చేలా డిజైన్ చేయించుకోవచ్చు.



# మహిళ కళ్లల్లో 60కి పైగా సజీవ పురుగులు!

ఇటీవల కాలంలో చాలా అరుదైన ఘటనలు జరుగుతున్నాయి. వైద్యుల సైతం రోగుల స్థితిని చూసి కంగుతింటున్నారు. మొన్నటికి మొన్న స్కానింగ్‌లో పెద్దపేగులో సజీవంగా ఉన్న ఈగను చూసి విస్తుపోయారు. అది మరువకమునుపే చైనాలో మరో వింత ఘటన చోటు చేసుకుంది. వైద్యులు సైతం ఇదేలా సాధ్యం అని షాకయ్యారు.! అసలేం జరిగిందంటే..చైనాకి చెందిన ఓ మహిళ భరించలేని కళ్ల దురదతో బాధపడింది. ఇది సాధారణమైన సమస్యగానే భావించి వైద్యులను సంప్రదించలేదు. ఒక రోజు ఆ బాధను తట్టుకోలేక కళ్లను గట్టిగా నలుపుకుంది. ఇంతలో ఒక పురుగు కిందపడటం చూసి కంగుతింది. దీంతో ఒక్కసారిగా ఆమె తీవ్ర భయాందోళనకులోనై సమీపంలో ఆస్పత్రికి వెళ్లింది. వాళ్లు ఆమె కంటిని పరీక్షించగా కనురెప్పలు, కనుబొమ్మల మధ్య చాలా పురుగులు ఉన్నట్లు గుర్తించి ఆశ్చర్యపోయారు. దీంతో తక్షణమే వాటిని తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు వైద్యులు. ఆమె కుడి కన్ను నుంచి 40కి పైగా సజీవ పురుగులను తీయగా, ఎడమ కన్ను నుంచి 10కి పైగా సజీవ పురుగులను తొలగించారు. మొత్తంగా ఆమె కళ్ల నుంచి దాదాపు 60కి పైగా సజీవ పురుగుల(పరాన్నజీవులు) తొలగించరు. ఇలా అసాధారణ స్థాయిలో పరాన్నజీవులు ఉండటం అనేది చాలా అరుదని. ఇది చాలా అసాధారణమైన కేసు అని డాక్టర్ గువాన్ అన్నారు. ఆమె కంటిలో ఫిలారియోడియా రకానికి చెందిన పరాన్నజీవులు ఉన్నట్లు భావిస్తున్నారు వైద్యులు. ఇవి ఎక్కువగా కుక్కలు, పిల్లలు శరీరాలపై ఉండే లార్వాలని, అవే ఆమెకు సంక్రమించి ఉండొచ్చని అంటున్నారు. ఎందుకంటే చాలామంది తమ పెంపుడు జంతువులను తాకి ముద్దు చేసి మళ్లీ ఆ చేతులనే కళ్లను తాకడం, రుద్దడం వంటివి చేస్తారు. అందువల్ల ఆమెకు ఈ వ్యాది సోకి ఉండొచ్చని అనుమానిస్తున్నారు వైద్యులు. అలాగే సదరు మహిళను కంటిలో అవశేష లార్వాలు ఏమైనా ఉన్నాయా? లేదా? అని దాని గురించి తరుచుగా చెక్ చేయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే ఆమెను పెంపుడు జంతువులను తాకితే గనుక వెంటనే కడుక్కోవాలని సూచించారు

# వెజ్ ప్లేట్ 30.3 నాన్ వెజ్ 61.2



హెూటల్‌లో ఫుడ్ ఆరగిస్తే.. వేలకు వేలు బిల్లు కడుతుంటాం. వెజ్ అయినా, నాన్ వెజ్ అయినా వందల్లోనే మొదలవుతుంది. మరి మన ఇంట్లోనే వండుకుంటే.. ఎంత ఖర్చవుతుంది? నిజానికి బాగా తక్కువే. అందులోనూ సీజన్‌ను బట్టి, కూరగాయలు, చికెన్, మటన్, ఇతర మాంసాహార ధరలను బట్టి ఖర్చు మారిపోతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రఖ్యాత క్రిసిల్ సంస్థ.. వంటల్లో వాడే సరుకుల ధరల ఆధారంగా.. ఇంట్లో వండుకునే ఒక్కో ప్లేట్ ఆహారానికి ఎంత ఖర్చవుతుందనే అంచనాలు వేసింది. దాదాపు ఏడాదిన్నర కాలంలో నెలనెలా సరుకుల ధరలను పరిశీలించి.. సగటు థాలీ (ప్లేట్ భోజనం) ఖర్చు ఎంతెంత అన్న లెక్కలతో తాజాగా ఒక నివేదికను విడుదల చేసింది. టమాటాలు, ఉల్లి ధరలే కీలకం: క్రిసిల్ సంస్థ వివిధ రకాల మాంసంతోపాటు వంటల్లో వాడే పప్పులు, కూరగాయలు, నూనెలు, మసాలాల ఖర్చునూ కలిపి భోజనం తయారీకి అయ్యే ఖర్చును లెక్కించింది. వంట చేసేందుకు అయ్యే గ్యాస్ ఖర్చునూ కలిపింది. అయితే ప్రధానంగా ఇటీవలి కాలంలో టమాటా, ఉల్లి ధరలు బాగా పెరిగిపోవడం, తర్వాత తగ్గడం నేపథ్యంలో సగటు థాలీ ఖర్చులోనూ హెచ్చుతగ్గులు వచ్చాయని ఈ నివేదిక వెల్లడించింది. భారతదేశంలోని నలుమూలలా ఉన్న రాష్ట్రాల నుంచి ధరల వివరాలు తీసుకుని, సగటు ధరలతో ఈ అంచనాలు వేసినట్టు తెలిపింది.



# సికిందర్ ఆఫర్ అందుకున్న రష్మిక



స్టార్ హీరోల సరసన అలరిస్తోన్న రష్మిక తాజాగా మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఆ విషయాన్ని ఖరారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'మీరు ఎన్నో రోజులుగా నా సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మీకోసమే ఈ సర్‌ప్రైజ్. 'సికందర్'తో మీ ముందుకు వస్తున్నాను. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇది ఆమె 25వ సినిమా కావడం విశేషం. తమిళ దర్శకుడు ఎ.ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రమే 'సికందర్'. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మొదట కియారా అద్వాణీ కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రష్మికను తీసుకున్నట్లు టీమ్ పోస్ట్ పెట్టింది. భావోద్వేగాలతో కూడిన యాక్షన్ చిత్రమిదని, సామాజిక అంశం కూడా ఉంటుందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మురుగదాస్ తెలిపారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పుష్ప'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కుబేర'లో నటిస్తున్నారు. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి నాయికా ప్రాధాన్యమున్న సినిమాల్లో మెరవనున్నారు. వీటితో పాటు 'పుష్ప ది రూల్'లో శ్రీవల్లిగా ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## 31న విడుదల కానున్న భజే వాయువేగం

యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించగా.. 'హ్యాపీ డేస్' ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఈ సినిమాకు అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, లిరికల్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోవడమే కాకుండా.. సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యేలా చేశాయి. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. గురువారం ఉదయం 9.09 నిమిషాలకు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సెట్ అయ్యిందే'ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా వదిలిన ఈ సాంగ్ ప్రోమోకు శ్రోతలను అలరించిన విషయం తెలిసిందే. తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రానికి రథన్ సంగీతం అందిస్తున్నారు.

## విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి


మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిపట్టుకున్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.





## సరికొత్త కథలతో విజయ్ ప్రయాణం

### లైన్‌లో పెట్టిన మరో మూడు సినిమాలు

సరికొత్త కథలతో ప్రయాణం చేయనున్నారు విజయ్ దేవరకొండ. మొదట్నుంచీ ఆయనది అదే పంథానే. అందుకే యువ కథానాయకుల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ఆయన సినీ ప్రయాణం గురించి పొరుగు భాషలు సైతం ఆసక్తిని వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని కొత్త నేపథ్యాల్ని, కొత్త రకమైన పాత్రల్ని స్పృశిస్తూ సినిమాలు చేయడం కోసం రంగం సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో... స్పై థ్రిల్లర్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ విశాఖపట్నంలో జరుగుతోంది. గురువారం తన పుట్టినరోజుని ఈ సినిమా సెట్లోనే జరుపుకొనున్నారు విజయ్. ఈ సినిమా తర్వాత ఆయన చేయనున్న రెండు సినిమాలు ఇప్పటికే ఖరారయ్యాయి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో... గ్రామీణ నేపథ్యంలో సాగే ఓ యాక్షన్ డ్రామా కథలో నటించనున్నారు విజయ్. దిల్‌రాజు నిర్మాత. దీంతోపాటు మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలో... రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా ఓ సినిమా చేయనున్నారు. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. విజయ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఓ స్పై థ్రిల్లర్, ఓ పీరియాడిక్ కథ, గ్రామీణ నేపథ్యంలో సాగే మరో చిత్రం... ఇలా విభిన్నమైన కథలతో సరికొత్త ప్రయాణం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకొన్న రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేస్తున్నట్టు ఇటీవల ప్రకటించారు. తాజాగా మూవీ యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. 'కత్తినేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే..' అంటూ రక్తంతో తడిచిన చేయి ఉన్న పోస్టర్‌ను పంచుకుంది. ఈ డైలాగుతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్టు తెలుపుతూ 5 భాషల్లో పోస్టర్‌ను విడుదల చేశారు. రూరల్ యాక్షన్ డ్రామాగా ఇది తెరకెక్కనుంది. 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్'తో మెప్పించిన రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీస్ ఓ సినిమా నిర్మిస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో ఓ వీరుడి విగ్రహం ఉన్న పోస్టర్‌ను పంచుకుంటూ ఈ సినిమాను వెల్లడించారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా అర్థమవుతోంది.






## ముగ్గురు స్నేహితుల కథే..కృష్ణమ్మ

నటుడు సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ' ఈ శుక్రవారం విడుదలవుతోన్న సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సత్యదేవ్ మీడియాతో ముచ్చటించారు.'ఇది ముగ్గురు స్నేహితుల కథ. మంచి జీవితం కోరుకునే ఆ ముగ్గురి కల చెదిరితే వారు ఏం చేశారనేది సినిమా కథాంశం. ఈ సినిమాలో వించిపేట భద్ర అనే క్యారెక్టర్‌లో నటించాను. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఈ రోల్‌ను డిజైన్ చేశారు. ఇందులో లుక్ వేరియేషన్స్ ఉంటాయి. ఆ మేకోవర్ కోసం చాలా కష్టపడ్డాను. సినిమా చూసేటప్పుడు ప్రేక్షకులకు ఈ పాత్రతో ఒక ఎమోషనల్ ట్రావెల్ ఏర్పడుతుంది' అని చెప్పారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038